TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

ఎడిటర్ : పోలగోని రాజేష్ తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 93 పేజీలు : 8 శనివారం 7 సెప్టెంబర్ 2024 వెల : 4/-

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

# నిండు కుండలా ప్రాజెక్టులు

- రాష్ట్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని ప్రాజెక్టులు నిండి పొంగి పొర్లుతున్నా..
- మంజీరా నది పైన ఉన్నసింగూరు, నిజాం సాగర్ ప్రాజెక్టులు ఇంతవరకు నిండ లేదు.
- గోదావరి, కృష్ణ నదికి వచ్చిన లెవెల్లో కాకపోయినా, గత వారం రోజులుగా మంజీరాకు కర్ణాటక, మహారాష్ట్రల నుండి విరామం లేకుండా వరద వస్తూనే ఉంది



హైదరాబాద్

మంజీరా నది పరవళ్లు తొక్కుతున్నది. రాష్టంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని ప్రాజెక్టులు నిండి పొంగి పొర్లుతున్నా, మంజీరా నది పైన ఉన్నసింగూరు, నిజాం సాగర్ ప్రాజెక్టులు ఇంతవరకు నిండ లేదు. అయితే, గోదావరి, కృష్ణ నదికి వచ్చిన లెవెల్లో కాకపోయినా, గత వారం రోజులుగా మంజీరాకు కర్ణాటక, మహారాష్ట్రల నుండి విరామం లేకుండా వరద వస్తూనే ఉంది.మంజీరా పరివాహక ప్రాంతమైన సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కూడా భారీ వర్షాలు రావటంతో, ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కామారెడ్డి , సంగారెడ్డి జిల్లాల బోర్డర్ లో ఉన్న నిజాం సాగర్ ఒక గేట్ బుధవారం సాయంత్రం ఎట్టి నీటిని దిగువకు వదలగా, సింగూరు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడానికి నీటిపారుదల శాఖ అధికారులు సమాయత్తం అవుతున్నారు. మహారాష్ట్ర లో ఉన్న బాలఘాట్ రేంజ్ లో పుట్టే మంజీరా నది మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల గుండా ప్రయాణించి, సంగారెడ్డి జిల్లాలోని జన్వాడ వద్ద తెలంగాణలోకి ప్రవహిస్తున్నది.మంజీరా మీద అతి - మిగతా3లో

# పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్




**ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్**

**జులై 7తో ముగిసిన రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవీ కాలం**

హైదరాబాద్:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు.

దీంతో ఆయన స్థానంలో అధ్యక్ష పదవికి పలువురు సీనియర్ నేతలు పోటీ పడ్డారు. ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పోటీ పడ్డారు. అధిష్ఠానం మహేశ్ కుమార్ గౌడ్ వైపు మొగ్గు చూపింది.





# ఆర్టికల్ 370 ముగిసిన ఘట్టం

- దానిని పునరుద్ధరించే ప్రసక్తి లేదు
- జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కోసం మేనిఫెస్టోను విడుదల చేసిన బీజేపీ
- ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని తుడిచిపెట్టడమే లక్ష్యమన్న అమిత్ షా
- జమ్మూ కశ్మీర్ కు బీజేపీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందన్న బీజేపీ

**సెలవు**

**నేడు వినాయక చవితి సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున ఆదివారం పత్రిక వెలువడదు. పునార్దర్శనం సోమవారం**






## కర్ణాటక నెయ్యి, సిక్కోలు జీడిపప్పు....

# తిరుమల లడ్డూలు భలే...భలే



**తిరుమల :** తిరుమల శ్రీవారి లడ్డు అంటే చాలా మందికి మక్కువ. పరమపవిత్రంగా భావించే భక్తు లడ్డూలు ఎక్కువ తీసుకురమ్మని తిరుమల వెళ్లే భక్తులకు చెబుతుంటారు. రానురాను దిన్నో స్టేటస్ సింబల్‌గా కూడా మార్చేశారు. ఈ గిరాకీని అడ్డం పెట్టుకున్న దళారీలు తిరుమల లడ్డుతో వ్యాపారం చేయడం మొదలు పెట్టారు.కొండపై తిష్టవేసి ఫేక్ ఐడీలు, ఫేస్ మనుషులతో తిరుమల లడ్డూలను కొనుగోలు చేసి అడ్డగోలుగా అమ్ముకుంటున్నారు. ఇలాంటి వాటిని అరికట్టి స్వచ్ఛమైన తిరుమల లడ్డూలను భక్తులు అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది. స్వామి వారి లడ్డూలు కావాలంటే దళారులను నమ్మి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని టీటీడీ అధికారులు గుర్తించారు. దీనిని నియంత్రించేందుకు టీటీడీ కొత్త విధానాలు తీసుకొస్తుంది.తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు లడ్డూలు కావాలంటే భక్తులకు టీటీడీ ఒక ఉచిత లడ్డూ, రూ.50 లడ్డూ అదనంగా అందిస్తుంది. ఇక అధికంగా కావాలంచే మాత్రం లడ్డూల నిల్వ బట్టి అందిస్తున్నారు. ఇక బయట వ్యక్తులు లడ్డూలు కొనాలంటే మాత్రం ఆధార్ కార్డు కు రెండు లడ్డూలు అందిస్తామని ప్రకటించారు. దీని ద్వారా తిరుమలకు రాలేని భక్తులు లడ్డూలు కావాలంటే దళారులను ఆశ్రయిస్తున్నారని టీటీడీ గుర్తించింది. తిరుమలలో లడ్డూలు అధికంగా పొందుతున్న వారిపై కూడా దృష్టి పెట్టింది. మరోవైపు టీటీడీలో పని చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు కూడా ఎన్ని లడ్డూలు పొందారని ఎక్కువ లడ్డూలు పొందిన వారిపై దృష్టి సారించారు. ఇప్పటికే పలువురి బ్యాంకు స్టేట్ మెంట్లు తీసుకురావాలని విజిలెన్స్ అధికారులు తెలిపారుతిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కావాలనే భక్తులు దళారులను ఆశ్రయించకుండా ఉండేందుకు టీటీడీ స్థానికాలయాలతో పాటు సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు ప్రారంభమైంది. టీటీడీ స్థానికాలయాలైన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, అప్పలయాగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. బెంగళూరు, వేలూరు లోని టీటీడీ సమాచార కేంద్రాల్లో మొత్తం ఈనెల 2వ తేదీ 50 వేల లడ్డూలు, 3వ తేదీ 13 వేలు, 4వ తేదీ 9500 లడ్డూలు విక్రయాలు జరిగాయని టీటీడీ ఈవో శ్యామల రావు తెలిపారు. లడ్డూ ప్రసాదాలు కావాల్సిన భక్తులు అక్కడ కూడా లడ్డూలను పొందవచ్చు.శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు అందించేందుకు నాణ్యమైన ఆవు నెయ్యిని టీటీడీ కొనుగోలు చేసింది. బెంగుళూరుకు చెందిన కర్ణాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఐఓఈ) నుండి కొనుగోలు చేసిన నెయ్యి లారీ తిరుపతి నుండి తిరుమలకు పూజ చేసి బుధవారం తరలించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నియమించిన అధికారులు లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నాణ్యమైన నెయ్యి లేకపోవడం వల్ల లడ్డూ రుచి తగ్గిందని గుర్తించారు. గతంలో నెయ్యి సరఫరాదారులు నాణ్యత, రుచి, వాసన లేని ఆవు నెయ్యి సరఫరా చేసినట్లు నిర్ధారణ చేసుకున్నారు. టీటీడీలో నెయ్యి నాణ్యత పరిశీలించేందుకు సరైన ల్యాబరెటరీ లేదు, ప్రయివేటు ల్యాబరెటరీ సౌకర్యం ఉన్న పరిశీలించలేదు. టీటీడీలో నూతనంగా అత్యాధునిక ల్యాబరెటరీ ఏర్పాటు చేస్తునట్లు, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఇందులోని సిబందికి మైసూర్ లో శిక్షణ ఇస్తున్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్ డిఆర్ఏ విశ్రాంత ఆచార్యులు డా.సురేంద్రనాథ్, హైదరాబాద్‌కు చెందిన డా.విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డా.మహదేవన్ ఉన్నారు. ఈ కమిటీ నాణ్యమైన నెయ్యి కోసం టెండర్ లో ఎలాంటి అంశాలు చేర్చాలని దిశ నిర్దేశం చేసింది. కమిటీ సూచనలతో గతంలో నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు అందించిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని, కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. నెయ్యి నాణ్యత, రుచిని మెరుగుపరచడానికి టెండర్ షరతులను సవరించారు. కొత్త టెండర్ షరతు ప్రకారం, డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్ని గంటలపాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్వానికి తీసుకురావాలి. ఇంకా డెయిరీలు కావాల్సిన రుచిని పొందడానికి వెన్నను 120 డిగ్రీలు సెంటిగ్రేడ్ లో 2 -5 నిమిషాలు వేడి చేయాలి. కర్ణాటక కో అపరేటివ్ మిల్క్ ప్రొడెక్ట్ (నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుంచి నెయ్యిని కొనుగోలు చేస్తున్నారు. దీని ద్వారా రుచికరమైన లడ్డూలు భక్తులు అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది. ఇప్పట్టికే లడ్డూ తయారీ చేసి నాణ్యత కూడా పరిశీలన చేసారని అధికారుల సమాచారం.

# పక్కాగా బుక్ చేస్తున్న టీడీపీ





**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ నేతలు ఐదేళ్లలో అనుభవించిన కేసులు, అరెస్టులు, కష్టాలను గుర్తుకు తెచ్చుకుంటే.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసింది దాదాపు సున్నా అనుకోవచ్చు. వైసీపీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తల్లో చాలా మంది ఇప్పటికీ అసభ్యంగా , ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో ధైర్యంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. ఏ ఒక్కరిపైనైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎవరినైనా అరెస్టు చేసినా నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. ఈ కారణంగా టీడీపీ సోషల్ మీడియా టీముల్లో అసంతృప్తి కనిపిస్తోంది. కానీ అలా చేయడానికి .. ఆ నేతల్ని.. సోషల్ మీడియా కార్యకర్తల్ని ప్లాన్డ్ గా బుక్ చేయడానికేనన్న సంకేతాలు వస్తున్నాయి. దానికి తాజా సాక్ష్యం.. దాడుల కేసుల్లో వైసీపీ నేతలకు అరెస్టు కావడం మినహా మరో మార్గం లేకపోవడం.మాజీ ఎంపీ నందిగం సురేష్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మరో కీలక నేత, ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని అరెస్టు చేశారు. ఆచూకీ తెలిస్తే దేవినేని అవినాష్, జోగి రమేష్ వంటి మరో పది మంది కీలక నేతల్ని అరెస్టు చేస్తారు. సజ్జల రామకృష్ణారెడ్డికీ అరెస్టు భయం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలు విచారణలను సైలెంట్ గా పూర్తి చేస్తున్నారు. వైసీపీ హయాంలో అంతా బహిరంగంగానే అవినీతి చేశారని టీడీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యమని కూడా ప్రశ్నిస్తున్నారు. కానీ ఇప్పుడు వారికి క్లారిటీ వస్తోంది.టీడీపీ కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసుల్లో ప్రభుత్వం మారగానే కదలిక వచ్చింది. పోలీసులు సీసీ ఫుటేజీ , కాల్ రికార్డులు బయటకు తీసి కీలక వ్యక్తుల్ని నిందితులుగా మార్చారు. అయితే వైసీపీ హయాంలో జరిగినట్లుగా అర్ధరాత్రి అరెస్టులు చేయలేదు. వారికి న్యాయపరమైన అన్ని అవకాశాలను కల్పించారు. ముందస్తు బెయిల్ కోసం.. అరెస్టు నుంచి రక్షణ కోసం ప్రయత్నించి విఫలమైన తర్?తనే రంగంలోకి దిగారు. అంటే ఇప్పుడు వారు అరెస్టు నుంచి డిఫెండ్ చేసుకోవడానికి తప్పుడు కేసులు అని వాదించడానికి అవకాశం లేదు. అంతే కాదు కక్ష సాధింపు అని కూడా చెప్పలేరు. ఎందుకంటే.. చట్ట ప్రకారమే అన్నీ చేశారు కానీ ఎక్కడా గీత దాటలేదని స్పష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితి వస్తే వారికి జైలుకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదు. ఇప్పుడు కక్షసాధింపులన్న విమర్శలు రావు.. దాడులకు పాల్పడిన వారిని జైలుకు పంపినట్లవుతుంది. వైసీపీ నేతలపై ఇప్పటికే పలు ఫిర్యాదులు వచ్చాయి. పలు అంశాల్లో సీఐడీ విచారణ కూడా జరుపుతోంది. మద్యం, ఇసుక స్కాముల్లో పెద్ద తలకాయలే ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి వారిని కూడా కక్ష పూరితంగా జైలుకు పంపాలన్న లక్ష్యంతో కాకుండా.. చట్టబద్ధంగా అన్ని అవకాశాలు కల్పించి.. ఇక దారి లేని పరిస్థితుల్లో అరెస్టు కావడం తప్ప మరో ఆప్షన్ లేదన్న స్థితికి తీసుకు వచ్చి అరెస్టు చేయాలనుకుంటున్నారు. అప్పటికీ వారిపై పెట్టిన కేసుల్లో ప్రజల్లో చర్చ జరుగుతుందని వారికీ నిజాలు తెలుస్తాయని.. భావిస్తున్నారు. చట్ట ప్రకారం వ్యవస్థ నడుస్తోందని ప్రజలకు నమ్మకం కలిగించడం ముఖ్యమని.. ఆ దిశగానే చర్యలు ఉంటాయని మొదటి నుంచి చెబుతున్నారు. ఇప్పుడు అదే జరుగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల్ని కూడా.. గీత దాటుతున్నా.. అరెస్టులు చేసి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. వారు ఆ తప్పుల్ని పదేపదేచేస్తే.. కోలుకోలేని దెబ్బను చట్టపరంగా కొట్టడానికే అవకాశాలు కల్పిస్తున్నారని..ఈ వ్యూహాన్ని వారు ఊహించలేకపోతున్నారని భావిస్తున్నారు. మొత్తంగా రాజకీయాల్లో ఆవేశం..ఈగోలు ముఖ్యం కాదన ఆలోచనతోనే ప్రత్యర్థుల్ని దెబ్బకొట్టాలన్న వ్యూహాన్ని టీడీపీ పాటిస్తోంది.

# 13కు చేరుకున్న విద్యార్థుల సూసైడ్




**జైపూర్ :** కోచింగ్ హబ్ కోటాలో విద్యార్థుల సూసైడ్ ఉదంతాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో విద్యార్థి సూసైడ్ చేసుకున్నాడు. ఉన్నత చదువులు, ఉద్యోగాల కల నెరవేర్చుకునేందుకు యేటా వేలాది మంది విద్యార్థులు రాజస్థాన్‌లోని కోటాలోని కోచింగ్ సెంటర్లకు వెళ్తుంటారు. అయితే చదువుల ఒత్తిడిలో చిత్తైపోతున్న పలువురు విద్యార్థులు అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ 13 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇక గతేడాది ఏకంగా 30 మంది విద్యార్థులు ఇక్కడ సూసైడ్ చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్ మధురలోని బర్సానాకు చెందిన పరశురామ్ నీట్ పరీక్షకు సిద్ధమయ్యేందుకు వారం రోజుల క్రితం రాజస్థాన్‌లోని కోటాకు వచ్చాడు. అక్కడ ఓ గదిని అద్దెకు తీసుకుని కోచింగ్ క్లాసులకు హాజరవుతున్నాడు. అయితే, కొన్ని గంటల పాటు పరశురామ్ కనిపించకపోవడంతో ఇంటి యజమాని అనూప్ కుమార్ పోలీసులకు సమాచారం అందించాడు. బుధవారం సాయంత్రం సమయంలో పరశురామ్‌ను చివరిసారిగా చూశానని, ఆ తర్వాత నుంచి అతను కనిపించడం లేదంటూ అదే రోజు రాత్రి 11.30 గంటల సమయంలో పోలీసులకు ఫోన్ చేసి యజమాని అనూప్ తెలిపాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు పరశురాం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు పరశురాం గది తలుపులు పగలగొట్టి చూడగా.. ఇంట్లో ఉరేసుకొని కనిపించాడు. ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు.అనంతరం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఎంబీఎస్ ఆసుపత్రికి తరలించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేస్తామని పోలీసులకు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ లాల్ బైర్వా తెలిపారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియరాలేదని అన్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన తెలిపారు.

## ఆర్టికల్ 370 ముగిసిన ఘట్టం...





ఆర్టికల్ 370 ఒక ముగిసిన ఘట్టమని, దానిని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో 25 తీర్మానాలు ప్రకటించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ఈ తీర్మానాలలో ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని తుడిచిపెట్టడం మొదటిది అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. శాంతియుత, సురక్షిత, సుసంపన్నమైన జమ్మూ కశ్మీర్ తమ లక్ష్యమని పేర్కొన్నారు. కశ్మీర్ కు బీజేపీ ఎప్పుడూ ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. 2014 వరకు వేర్పాటువాదం, ఉగ్రవాదం నీడన ఉన్న జమ్మూ కశ్మీర్ ఆ తర్వాత దాని నుంచి బయటపడిందన్నారు. కొంతమంది నాయకులు ఇక్కడ అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జమ్మూ కశ్మీర్ చరిత్ర రాస్తే 2014 తర్వాత పదేళ్ల కాలం గోల్డెన్ పీరియడ్‌గా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

## దేశ శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగకూడదు



**లక్నో:** యుద్ధానికి సాయుధ బలగాలు సిద్ధంగా ఉండాలంటూ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరణ ఇచ్చారు. దేశ శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగరాదనే ఉద్దేశంతోనే తాను ఆ ప్రకటన చేసినట్టు చెప్పారు. శుక్రవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, భారతదేశ సందేశం 'వసుధైక కుటుంబం' అని, భారతదేశం ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని అన్నారు. అయితే ఇవాల్టి భౌగోళిక రాజకీయ పరిస్థితుల రీత్యా దేశంలోనూ, ప్రపంచంలోనూ శాంతిని నెలకొల్పేందుకు భారతదేశం ఎల్లప్పుడూ యుద్ధానికి సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రపంచ దేశాల్లో వసుధైక కుటుంబం సందేశాన్ని ఇచ్చిన ఏకైక దేశం భారత్ ఒక్కటే. ఇండియా ఎప్పుడూ శాంతిని కోరుకుంటుంది. శాంతి సందేశాన్ని చాటుతుంది. అయితే ఇవాళ మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో దేశంలోనూ, ప్రపంచంలోనూ శాంతిని నెలకొల్పాలంటే యుద్ధానికి సన్నద్ధంగా ఉండాలని సాయుధ బలగాలకు సూచించాను. అలా ఉన్నప్పుడే ఇండియా శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగదు" అని రాజ్‌నాథ్ వివరించారు. శాంతి, స్థిరత్వానికి ఉత్తర సరిహద్దు, పొరుగుదేశాల్లో నెలకొన్న పరిస్థితులు సవాలు విసురుతున్నందున వీటిలో దృష్టిలో ఉంచుకుని సైన్యాధికారులు విస్తతమైన, లోతైన విశ్లేషణ చేయాల్సి ఉందని రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల లక్నోలో జరిగిన త్రివిధ దళాల కమాండర్ల సంయుక్త సమావేశంలో దిశానిర్దేశం చేశారు. రష్యా-ఉక్రెయిన్, గాజా సంక్షోభం, బంగ్లాదేశ్ పరిస్థితులను విశ్లేషించడం ద్వారా భవిష్యత్తుల్లో ఎదురయ్యే సవాళ్లను అంచనా వేయగలుగుతుతామని, ఊహించని పరిణామాలను దీటుగా ఎదుర్కోగలుగుతామని అన్నారు.

## మేం దేవుళ్లమో కాదో ప్రజలు నిర్ణయిస్తారు..



**పుణె:** రాష్ట్రీయ్ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మేం దేవుళ్లమో కాదో ప్రజలే నిర్ణయిస్తారని అభిప్రాయ పడ్డారు. ఆ విషయాన్ని తాము ఏ రోజు చెప్పకోబోమని స్పష్టం చేశారు. శుక్రవారం పుణెలో జరిగిన శంకర్ దినకర్ (భయ్యాజీ) జ్ఞాపకార్థం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. శంకర్ దినకర్‌ను అంతా భయ్యాజీ అని పిలుచుకుంటారు. 1971లో భయ్యాజీ విద్యార్థుల కోసం కృషి చేశారు. అందరికీ విద్య అందించడం కోసం పాటు పడ్డారు. కొందరిని మహారాష్ట్ర తీసుకొచ్చి మరి చదివించారు.

**విపత్కర పరిస్థితుల్లో**

'కొందరు ప్రశాంతంగా ఉండాలని అనుకోరు. ఒక్కసారిగా మెరవాలని అనుకుంటారు. పిడుగులు పడితే గతంలో కంటే జీవితం చీకటిగా మారుతుంది. కార్మికులు దీపాల మాదిరిగా వెలిగిపోవాలి. అవసరమైన సమయంలో మెరవాలి' అని మోహన్ భగవత్ అభిప్రాయ పడ్డారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో ఆర్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మణిపూర్‌లో పనిచేశారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 200 మంది వరకు చనిపోగా, 60 వేల మంది ఆశ్రయం కోల్పోయారని గుర్తుచేశారు.

**భద్రత లేదు**

'మణిపూర్ రాష్ట్రం విపత్కర పరిస్థితిని ఎదుర్కొంది. ఇక్కడ ప్రజలకు సరైన భద్రత లేదు. ఇదే విషయంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారం లేదా సామాజిక పనుల కోసం మణిపూర్ వెళ్లినవారు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు అని' మోహన్ భగవత్ స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో సంఘ్ కార్యకర్తలు అక్కడే ఉన్నారు. పరిస్థితిని మెరుగు పరిచే ప్రయత్నం చేశారని ప్రశంసలతో ముంచెత్తారు. రెండు గ్రూపుల మధ్య తలెత్తిన వివాదంతో రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా.. సంఘ్ కార్యకర్తలు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు తప్ప.. రాష్ట్రాన్ని విడిపోలేదని మోహన్ భగవత్ వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ భగవత్ మణిపూర్ గురించి ప్రస్తావించారు. ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకొనే ప్రయత్నం చేశారు.

## నిలకడగా సీతారాం ఏచూరి ఆరోగ్యం



**న్యూఢిల్లీ:** శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్యం నిలకడగా ఉందని, చికిత్సకు స్పందిస్తున్నారని ఆ పార్టీ శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో లంగ్ ఇన్‌ఫెక్షన్‌కు వైద్యులు చికిత్స అందిస్తున్నారని పేర్కొంది.

# సాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

మార్గదర్శకాలను సడలించాలని కేంద్రమంత్రిని కోరారు. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఒకేరోజు 40 సెంటీమీటర్ల వర్షం కురిసిందని వెల్లడించారు. వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు చాలా వరకు దెబ్బతిన్నాయన్నారు. చాలా ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద రాష్ట్రం రూ.10 వేలు ఇస్తోందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ఖమ్మంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే...

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. మున్నేరు వాగు పొంగడంతో ముంపునకు గురైన ప్రాంతాలను కేంద్రమంత్రి పరిశీలించారు. పాలేరు మెయిన్ కెనాల్ వద్ద హెలికాప్టర్ ల్యాండైంది. అక్కడ కాల్వ తెగిపోవడంతో ఖమ్మం-సూర్యాపేట



జాతీయ రహదారికి జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి భట్టివిక్రమార్క చూపించారు. ఆ తర్వాత రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వరదల కారణంగా తాము సర్వస్వం కోల్పోయామని రైతులు కేంద్రమంత్రికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఓ రైతు తనకు జరిగిన నష్టాన్ని వివరిస్తుండగా... కేంద్రమంత్రి కుర్చీలో నుంచి లేచి నిలబడి ఆ రైతును వేదిక పైకి పిలిచి ఓదార్చారు.

తాను కూడా రైతునేనని, తనకు రైతుల కష్టాలు తెలుసునని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 100 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని, దీంతో వరి, మిర్చి వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.

ఇలాంటి సంక్షోభ సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వంపై శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యల కారణంగా ప్రాణనష్టం చాలా వరకు తగ్గిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. కాగా, రైతులతో మాట్లాడిన అనంతరం బండి సంజయ్‌తో కలిసి హైదరాబాద్ చేరుకున్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం రూ.3,300 కోట్ల వరద సాయాన్ని విడుదల చేసింది.

# పోలీసులకు కలవరపెడుతున్న ఘటనలు

**మహబూబ్ నగర్ :** వరుస ఘటనలు ఆ జిల్లాలో పోలీసులను కలవరపెడుతున్నాయి. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఐదుగురు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం సంచలనంగా మారింది. ఇల్లీగల్ వ్యవహారాలు, రాజకీయ జోక్యానికి ఖాకీలు బలవుతున్నారు. దీంతో ఆ జిల్లాలో పోలీసులకు ఎప్పుడూ ఏ ఉపద్రవం ముంచుకోస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఖాకీల లీలలపై జిల్లా ప్రజల్లో తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసుల వ్యవహారం సంచలనంగా మారింది. ఎప్పుడూ ఏదో అంశంలో కీలకంగా వ్యవహరిస్తూ వార్తలోకి ఎక్కుతున్నారు. ఇటీవలే పోలీస్ ఉన్నతాధికారుల చర్యలు గద్వాల్ ఖాకీల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. అయితే అనవసర రాజకీయ వ్యవహారాలు, ఇల్లీగల్ దందాల్లో జోక్యం చేసుకుంటుడంతో విచారణలు అనంతరం చర్యలు తప్పడం లేదు.జిల్లాలోని ఉండవల్లి సమీపంలో పేకాట స్థావరంపై దాడిచేసిన పోలీసులు చేతివాటం ప్రదర్శించారు. స్వాధీనం చేసుకున్న నగదులో కొంత మాత్రమే చూపించారని ఆరోపణలు వినిపించాయి. పేకాట స్థావరంపై దాడి అనంతరం నగదుతోపాటు బంగారు ఆభరణాలు లాక్కున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రహస్యంగా అంతర్గత విచారణ చేసిన అనంతరం గత నెల 21వ తేదీన వారిపై చర్యలు తీసుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ జములప్ప, ఎస్సైలు విక్రం, శ్రీనివాసులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీంతో సీఐ జములప్ప మల్టీజోన్ 2 కు, ఎస్సై విక్రంను మహబూబ్ నగర్ ఎస్పీకి, శ్రీనివాసులను జోగులాంబగద్వాల్ జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయాలని అదేశాలు జారీ చేశారు.ఇక గద్వాల్ సీఐ భీమ్ కుమార్ రాజకీయ రచ్చకు బలయ్యాడు. గత నెల 18వ తేదిన మంత్రి జూపల్లి కృష్ణారావును అడ్డుకున్న ఘటనలో నిర్లక్ష్యంగా వ్యహరించారని సీఐ భీం కుమార్ ను మల్టీజోన్ 2 వీఆర్ కు




అటాచ్ చేశారు ఐజీ సత్యనారాయణ. అయితే వాస్తవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ సరితా తిరుపతయ్య వర్గ పోరుకు సీఐ బలయ్యాడని టాక్ నడుస్తోంది. జూపల్లి పర్యటనలో భాగంగా జరిగిన ఓ ఘటనలో ఎమ్మెల్యే బండ్ల బావమరిది మోహన్ రెడ్డిపై సీఐ భీమ్ కుమార్ కేసు నమోదు చేశాడని ప్రచారం సాగింది. దీంతో ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకే సీఐపై చర్యలు తీసుకున్నారని పొలిటికల్ గా హాట్ టాపిక్ గా మారింది.ఇక మరో ఎస్సై నాగరాజుపై ఇల్లీగల్ ఎఫైర్ ఆరోపణలు ఇటివలే జిల్లాలో సంచలనం రేపాయి. అలంపూర్ పీఎస్ లో ఎస్సై నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కర్నూల్ లో పనిచేసే ఓ కానిస్టేబుల్ జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై నాగరాజు వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ యవ్వారంపై స్పందించిన ఉన్నతాధికారులు ఆయనను మహబూబ్ నగర్ వీఆర్ కు బదిలీ చేశారు.జోగులాంబ గద్వాల్ జిల్లాలో పోలీసుల వరుస వ్యవహారాలు ఉమ్మడి జిల్లాలోనే సంచలనంగా మారాయి. కొద్దిరోజుల్లోనే ఐదుగురు ఖాకీలపై చర్యలు మొత్తం డిపార్ట్‌మెంట్ నే షేక్ చేస్తున్నాయి.

# వెలుగులోకి అక్రమ నిర్మాణాలు

**హైదరాబాద్ :** హైడ్రా దెబ్బకు అడ్డగోలు ఆక్రమణలు, హద్దుమీరిన నిర్మాణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ప్రక్రుతికి కూడా హైడ్రాకు అండగా ఉంటుంది అన్నట్లుగా వర్షాల ప్రభావంతో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలు బయటపడుతున్నాయి.తాజాగా నిజాంపేట్ లోని పత్తికుంట చెరువుకు చెందిన ఎఫ్ టి?ఎల్ పరిధిని సైతం ఆక్రమించిన కబ్జాబాబులు ఏకంగా బహులంతస్తుల కాలేజి నిర్మించడంతోపాటు ఏళ్లతరబడి ప్రభుత్వ స్దలంలో కాలేజి నిర్వహించడంతోపాటు ఇప్పుడు వారి ప్రాణాలనే ప్రమాదంలో నెట్టింది. పత్తికుంట చెరువు పది ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 127లో పరిధిలో కొన్ని దశాబ్దాలుగా విస్తరించి ఉంది. అయితే ఆ తరువాత కాలంలో కబ్జాదారులకు వంతపాడుతున్న కొందరు అధికారలు చెరువుకు సంబంధించి ఫ్రైమరీ నోటిఫికేషన్ లో ఐదు ఎకరాలు మాత్రమే చూపించారు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే మరోసారి పూర్తి విస్తీర్ణం పదిఎకరాల లెక్కలు బయటకు తీసారు. ఇప్పుడు పది ఎకరాలు చెరువు కాస్త కేవలం ఐదు ఎకరాలు మాత్రమే ఉంది. మిగతా ప్రాంతంలో ఏకంగా ఎఫ్ టిఎల్ పరిధిలో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టారు. ఈ చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో నిర్మించిన ఎస్ ఆర్ జూనియర్ కాలేజి వివాదంగా మారింది. తాజాగా భారీ వర్షాల నేపథ్యంలో ఏకంగా కాలేజి సెల్లార్ లో ఒక్కసారిగా నీరు ఉబికి పైకి రావడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. చెరువును ఆక్రమించి నిర్మించిన కట్టడం కావడంతో ఎగువ నుండి వస్తున్న వరదనీరు, భూమిలో పైకి ఉబికి వస్తున్న వరద నీటితో సెల్లార్ నీటితో నిండిపోవడంతోపాట కాలేజి భవనం కూలే ప్రమాదం ఉండటంతో అధికారుల రంగంలోకి దిగారు. విద్యార్థులను కాళీచేయించి కాలే?జి సెల్లార్ ప్రాంగణాన్ని తాత్కాలికంగా సీజ్ చేసారు. ఆక్రమించి కట్టిన భవనం అంటే పరువుపోతుందని భావించిన కాలేజి యాజమాన్యం అతి తెలివి ప్రదర్శించి విద్యార్థులకు భారీ వర్షాల నేపథ్యంలో సెలవులు ఇస్తున్నామని చెప్పి వారి ఇళ్లకు పంపివేశారు.ఇప్పుడు ఏ క్షణం కూలుతుందో తెలియని కాలేజి భవనం. తరగతులు ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారో తెలియని అయోమయంలో ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరాకు



చెందిన 500మందికి పైగా విద్యార్థుల జీవితాలు ప్రమా?దంలో పడ్డాయి. దీనికి ప్రధాన కారణం నిబంధనలు పాటించకుండా చెరువును ఆక్రమించి భవనం కడుతుంటే కళ్లు మూసుకుని అనుమతులు మంజూరు చేసిన అధికారులు. ఇప్పటికే అడ్డగోలు అనుమతులపై, అప్పటి అధికారులపై ద్రష్టిపెట్టిన హైడ్రా ఎస్ ఆర్ జూనియర్ కాలేజికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని స్దానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణం, ఇప్పుడు చెరువు నీరుచేరి కూలేదశలో భవనం ఉంటంతో గుట్టుచప్పుడు కాకుండా సెల్లార్ లో నిటీని పైప్ లైన్ ద్వారా చెరువులోకి తరలిస్తున్నారు. ఆక్రమణ వ్యవహారంపై నిర్వాహకులతో మాట్లడే ప్రయత్నం చేసింది ఏబిపి దేశం. చెరువులో కాలేజి నిర్మాణంపై నిర్వాహకులు ఏమంటున్నారంటే..అన్ని అనుమతులూ తీసుకునే కాలేజి భవనం నిర్మాణం చేపట్టాము. గ్రామపంచాయితి పదేళ్ల క్రితమే మాకు అనుమతులు ఇచ్చింది. సెల్లార్ లో నీరు వస్తున్నమాట వాస్తవం ,కానీ అవి చెరువునీరు కాదు. ఎఫ్ టిఎల్ పరిధి ఐదు ఎకరాలు మాత్రమే ఉందని మావద్ద ఆధారాలున్నాయి.చట్టపరంగా ముందుకు వెళ్తాం అంటున్నారు ఎస్ ఆర్ జూనియర్ కాలేజి భవన నిర్వాహకులు.అయితే వాస్తవా?లకు విరుద్ధంగా నిర్వాకులు వివరణ ఉందని స్దానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో అధికారులను తప్పుదోవపట్టించి చెరువును ఆక్రమించారని విమర్శిసున్నారు. గ్రామ పంచాయితీ అనుమతులు ఉంటే జి ప్లెస్ టూ నిర్మాణం మాత్రమే చేపట్టాలి. ఇంతలా భారీ కాలేజి నిర్మాణం ఎలా చేపట్టారని ప్రశ్నిస్తున్నారు.

## రాజకీయాలు పక్కన పెట్టి తప్పనిసరి పరిస్థితుల్లో సచివాలయానికి వెళ్లాను

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఇచ్చిన నివేదిక అందిందన్నారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఇచ్చిన నివేదికలను పరిశీలించిన అనంతరం రెండు రాష్ట్రాలకు కేంద్రం సాయం అందిస్తుందన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రాజకీయం చేయడం సరికాదన్నారు. ఇది రాజకీయాలతో కూడిన సమస్య కాదని వ్యాఖ్యానించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాల్సిన బాధ్యత అందరిదీ అన్నారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులు రూ.1,345 కోట్లు ఉన్నాయని, వీటిని గత ప్రభుత్వం ఉపయోగించుకోలేకపోయిందని విమర్శించారు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకు వెళతామన్నారు. తెలుగు రాష్ట్రాలను ఆదుకుంటామని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారన్నారు.

## నిండు కుండలా ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి


పెద్ద ప్రాజెక్ట్ అయినా సింగూరు ను, సంగారెడ్డి జిల్లాలోని పుల్కల్ మండలంలో నిర్మించారు. ఆ ప్రాజెక్ట్ పూర్తీ నిల్వ స్థాయి 29. 91 టీఎంసీలు. గురువారం ఉదయం ప్రాజెక్ట్ లోకి 45,000 క్యూసెక్స్ వస్తుండగా, ప్రాజెక్ట్ లో నీటి నిల్వ 27. 81టీఎంసీలకు చేరుకున్నది. జెన్కో అధికారులు, విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం, 12 గంటల వరకు ప్రాజెక్ట్ గేట్లు తెరిచి నీటిని కిందకి వదలనున్నారు. కామారెడ్డి జిల్లాలో ఉన్న, నిజాం సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టం 17.801 టీఎంసీలు కాగా, ఇప్పటివరకు నీటిమట్టం 16.5 టీఎంసీలు చేరుకున్నదినీటి పారుదల శాఖ అధికారులు మాత్రం, ప్రభుత్వ ప్రధాన సలహాదారు అయినా, పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఒక క్రెస్ట్ గేట్ లేపి 2,000 ల క్యూసెక్కు ల నీటిని కిందకు వదలటం ప్రారంభించారు. ప్రస్తుతం, నిజాం సాగర్ లోకి సుమారుగా 30,000 క్యూసెక్కుల ప్రవాహం వస్తుంది. సింగూరు గేట్లు పైకి లేపటం వలన, ఇంకా ఆ ప్రవాహం మరింత పెరగనున్నది. సింగూర్ కింద, సంగారెడ్డి పట్టణం దగ్గర నిర్మించిన మంజీరా డాం కూడా పొంగి పొర్లతున్నది.మంజీరా డాం పూర్తి స్థాయి నీటి నిల్వ 1.5 టీఎంసీలు కాగా, ప్రాజెక్ట్ నిండుకుండా ల మారటంతో, క్రెస్ట్ గేట్లు లేపి మంగళవారం సాయంత్రమే నీటని కింద నది ప్రవాహంలోకి వదిలారు. మెదక్ జిల్లాలోని మంజీరా నదిపైన నిర్మించిన ఏడుపాయలప్రాజెక్ట్ కూడా గత వారం రోజులుగా పొంగిపొర్లుతున్నది.అదేవిధంగా , సంగారెడ్డి, మెదక్ జిల్లాలో మంజీరకు, గోదావరికి ఉపనదులైన నక్కవాగు, నల్లవాగు, హల్దీవాగు, కూడాలేరు, మోయతుమ్మెద వాగు, పెద్ద వాగు, గుండు వాగు, సిద్దిపేట వాగు, మరెన్నో వాగులు పొంగిపొర్లుతున్నాయి. నల్లవాగు పైన నిర్మించిన, నల్లవాగు ప్రాజెక్ట్ కూడా గత మూడు రోజులుగా పొంగిపొర్లుతున్నది.సంగారెడ్డి, కామారెడ్డి జిల్లా మధ్యలో ఉన్న పోచారం డ్యామ్ కూడా మూడురోజుల పంగుతున్నది. ప్రాజెక్టులకు జలకళ సంతరించుకోవడంతో, యాసంగి పంటలకు కూడా సాగు నీటికి ఎటువంటి డొక ఉండదని రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు.

## 8 ఏళ్లకే కూలిన వంతెన

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని మోతే వాగు తెగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామడుగు మండలం చుట్టుపక్కల ఉండే గ్రామాలు అన్ని కరీంనగర్ చేరుకోవాలంటే ప్రధానమైన రహదారి రామడుగు వంతెన . ఈ వంతెన వరద ప్రవాహానికి తెగిపోవడంతో చుట్టుపక్కల ప్రజలంతా చొప్పదండి మండలం పెగడపల్లి మండలం పైనుంచి గంగాధర మీదుగా సుమారు 20 కిలోమీటర్ల మేర వెళ్లాల్సి నా పరిస్థితి ఏర్పడింది.గతంలో చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభించిన రామడుగు వంతెన నిర్దాక్షనంగా నిలిపివేశారని స్థానికంగా చెబుతున్నారు. వంతెన నిర్మించే పరిసర ప్రాంతాల్లో ఉండే రైతులు భూములు కోల్పోవడంతో వారికి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో ఈ వంతెన ఆగిపోయింది. అయితే బిఆర్ఎస్ హయాంలో ఆ ప్రభుత్వం తమకు అన్యాయం చేసేందుకు చూశారని అందుకోసమే ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపేశామని ఇక్కడ ఉండే రైతులు చెబుతున్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రామడుగు మండల ప్రజలు కష్టాన్ని ఎవ్వరూ పట్టించుకోలేదని ఇక్కడ ఉండే గ్రామస్తులు వాపోయారు. సాక్షాత్తు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ రామడుగు గ్రామం మీదుగా సందర్శించేవారని ఎన్నడూ కూడా తమ కష్టాలు పట్టించుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో రామడుగు మండలంలోని మోతే వాగు ప్రవాహం ఎక్కువ అవ్వడం ఈ వాగు తెగిపోవడంతో ఇక్కడ ఉండే చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు నిత్యవసర పరిస్థితుల్లో కిలోమీటర్ల మేర తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నామని అంటున్నారు గ్రామస్తులు.అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఆగిపోయిన ఈ పనులు ఎన్నో ఏళ్ల తర్వాత ఈ వర్షం దాటికి మళ్ళీ ప్రారంభం అయ్యాయి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రైతులకు భరోసాను ఇవ్వడంతో తిరిగి వంతెన పనులు ప్రారంభించారని తాము ఎంతో రుణపడి ఉంటామని గ్రామస్తులు చెబుతున్నారు.

## పడిపోతున్న జాబ్ మార్కెట్

**న్యూఢిల్లీ :** ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ప్రముఖ కంపెనీలు కూడా ఉద్యోగ నియామకాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. చిన్న కంపెనీలు అయితే ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఉద్యోగా నియామకాలు నిలిపివేశాయి. ఉన్నవారిని కూడా తొలగిస్తున్నాయి.




కంపెనీలకు ప్రోత్సాహం లేకపోవడంతో భారత్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదివిన విద్యార్థులకు కూడా ఉద్యోగాలు దొరకడం లేదు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదివిన విద్యార్థుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తాజాగా బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.4 లక్షలతో ఉద్యోగాలు ఇవ్వడం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రముఖ కళాశాలల్లో చదివినా ఎక్కువ వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదన్న భావన కనిపిస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ నెలకు రూ. 20 వేలతో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే దానిపై సంస్థ వివరణ కూడా ఇచ్చింది. కానీ, ప్రస్తుతం బాంబే ఐఐటీయన్లకు కూడా మంచి వేతనాలు రాకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు గతంలో కంపెనీలు రూ.కోటి వేతన ప్యాకేజీతో ఉద్యోగాలు ఇచ్చేవి. కానీ రూ.4 లక్షల అత్యల్ప ప్యాకేజీతో నియమించడం ఆర్థిక సంక్షోభానికి అద్దం పడుతోంది. అయినా విద్యార్థులు ఉద్యోగాల్లో చేరడం ప్రస్తుత జాబ్ మార్కెట్ పరిస్థితిని తెలియజేస్తుంది. ప్రపంచ సంస్థలతో చూసుకుంటే.. బారత్‌ల ఇప్పటికీ కొన్ని ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. జీతంతో సంబంధం లేకుండా, అందరికీ కాకపోయినా చాలా మందికి ఆఫర్లు వస్తున్నాయి. అయితే యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలలో పరిస్తితి దారుణంగా ఉంది. కొత్త ఉద్యోగాలు అటుంచి.. ఉన్న ఉద్యోగాలే ఉంటాయో ఊడతాయో తెలియని పరిస్థితి.వాస్తవానికి, ఐఐటీ బాంబే నుండి గ్రాడ్యుయేట్‌లందరికీ ప్లేస్‌మెంట్‌లు రాలేదు. అనేక బహుళజాతి మరియు భారతీయ కంపెనీలు ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలకు వచ్చాయి, కానీ విద్యార్థులు జాగ్రత్తగా ఎంచుకున్నారు. కొందరు కోటి రూపాయల ప్యాకేజీతో ఉద్యోగాలు కూడా పొందారు. మొత్తం 364 కంపెనీలు ఆఫర్ చేశాయి. 1,650 మందికి ఉద్యోగాలు, 22 మంది విద్యార్థులకు కోట్లాది రూపాయల ప్యాకేజీలు వచ్చాయి. ఈ ప్యాకేజీలు ఎలా ఉన్నా, మునుపటి కంటే సంఖ్యలు తక్కువగా ఉన్నాయి. 2,414 మంది విద్యార్థుల్లో 1,979 మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనగా, 1,475 మంది ఆఫర్ లెటర్‌లు అందుకున్నారు. 78 మంది విద్యార్థులు విదేశాల్లో ఉద్యోగాలు సాధించారు. మిగిలిన వారు ఇప్పటికీ ఉపాధి లేకుండా ఉన్నారు.జాబ్ మార్కెట్ చూసి దేశంలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు, ఐఐటి విద్యార్థులు సంవత్సరానికి రూ. 4 లక్షల ఆఫర్‌లను అంగీకరించవలసి వస్తే, తమ పరిస్థితి ఏంటని భయపడుతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి అమెరికాలో చదువుతున్న విద్యార్థులకు అన్నింటికంటే దయనీయమైన దుస్థితి. చాలా మంది ఉద్యోగాలు దొరక్క స్వదేశానికి వెళ్తున్నారు. రానున్న సంవత్సరాల్లో పరిస్థితి మరింత దిగజారుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# సంపాదకీయం

## లక్షల్లో ఉద్యోగాలు... కోట్లల్లో నిరుద్యోగులు!

2047 కల్లా దేశాన్ని ప్రపంచంలోనే వృద్ధి రీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలి అనుకుంటున్నారు పాలకులు. ఉద్యోగరీత్యా మాత్రం కాదు. 2014లో మన ప్రధాని బాధ్యతలు చేపట్టినప్పుడు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు మరలా ఉద్యోగ కల్పన కోసం, వివిధ పథకాల నిర్వహణ కోసం రెండు లక్షల కోట్లు కేటాయించి 4.1 కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని అంటున్నారు. కానీ మొదటి ఎనిమిది సంవత్సరాల కాలంలో 7.2 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని లోక్‌సభలో మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ అఫైర్స్ తెలియజేసినారు. పాలకుల ప్రకటనకు చేపట్టే విధానాలకు పొంతన లేకుండా పోయింది. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయకుండా ఉద్యోగ కల్పన పేరుతో ప్రైవేటు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సబ్సిడీలు ఇస్తే ఉద్యోగ కల్పన సాధ్యమా? పెట్టుబడిదారుల మూలధన సాంద్రత (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్) ప్రాతిపదికన ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టడం వలన నిరుద్యోగ సమస్య తీరదు. శ్రమ సాంద్రత, ఉత్పత్తి పద్ధతులకు వాళ్లు ఎప్పుడో మంగళం పాడారనే విషయం పాలకులకు తెలియదా? నిరుద్యోగిత సమస్య లేనే లేదు. దేశంలో నిరుద్యోగిత 3.2 శాతానికి తగ్గిపోయినట్లు పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించిందని కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2014-23 సంవత్సరాల మధ్యకాలంలో కోటి 25 లక్షల ఉద్యోగాలను సృష్టించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధక విభాగం నివేదిక వెల్లడించిందని ఆర్థిక మంత్రి తెలిపారు. అవి రెండు ప్రభుత్వ నివేదికలే. కానీ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఏకానమీ (సిఎంఐ) ఈ డేటా ఆ నివేదికల వివరాలకు విరుద్ధంగా ఉన్నది. దేశంలో నిరుద్యోగిత ప్రస్తుతం 9.2%గా ఉన్నదని ఆ ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ పేర్కొంది. భారత్‌లో నిరుద్యోగులుగా ఉన్నవారిలో 83 శాతం మంది యువజనులేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ వెల్లడించింది. ఉద్యోగ అవకాశాలు పెరిగిపోతున్నాయని ఒక వైపు చెబుతూనే కోట్ల కోట్లకు నిరుద్యోగులు ఉన్నారని చెప్పడం పాలకుల మాటల చాతుర్యమే కదా? ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ శ్రామిక సంస్థ ప్రకారం మనదేశంలో నిరు ద్యోగం ముఖ్యంగా యువతలో నిరుద్యోగం బలంగా ఉందని చెప్పడం చూస్తుంటే పాలకులు చెప్పే మాటలకు అధికారిక గణాంక వివరాలు తెలియజేసే సంస్థలకు పొంతన లేకుండా పోయింది. రాజకీయ లెక్కలే గాని అధికారిక సంఖ్యాపరమైన సమాచారం నిరుద్యోగంపై ప్రభుత్వాల దృష్టి పెట్టకపోవడం ఎందుకు? ఉద్యోగాల కల్పన విషయంలో భారత్ జి20 సభ్య దేశాలన్నిటికంటే వెనుకబడిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీత గోపీనాథ్ అన్నారు. దేశంలో 2030 నాటికి 14.8 కోట్ల అదనపు ఉద్యోగ కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. 2010లో ప్రారంభమైన దశాబ్దం లో భారత సగటున 6.6% శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేయగా ఈ కాలానికి ఉద్యోగాల కల్పన రేటు మాత్రం రెండు శాతానికి పరిమితమైంది. జి20లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత ఉద్యోగాల కల్పన చాలా తక్కువగా ఉంది. అయితే మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన కేఎల్ఈఎంఎస్ డేటా ప్రకారం మనదేశంలో 2017-18లో 47.5 కోట్ల ఉద్యోగాల నుండి 2023-24లో 64.33 కోట్ల సంఖ్యకు ఉద్యోగులు పెరిగారని మరొకవైపు చెబుతున్నారు. ఆర్థిక శాస్త్రవేత్తలు దీన్ని ఖండించారు. కరోనా కాలంలో వలస కూలీలందరూ తమ ఊర్లకు వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేయడం కూడా ఉద్యోగ కల్పన జరిగినట్లుగా భావించి 2017-18లో 47.5 కోట్లు నుంచి 2023- 24 నాటికి 64.33 కోట్లకు పెరిగింది అని చెప్పడం ఏ కొలబద్ద ప్రకారమనీ, అది ఉద్యోగిత కాదని, గత్యంతరం లేని బతుకుతెరువు మాత్రమేనని అంటున్నారు. 2010-20 మధ్య కాలంలో దేశంలో వృద్ధిరేటు 6.6% మాత్రమే ఉండగా ఉద్యోగ కల్పన రేటు 2 శాతం మాత్రమే నమోదయింది. ఇటువంటి పరిస్థితులలో ఇన్ని కోట్ల మందికి ఉద్యోగ కల్పన ఎలా జరిగిందనేది సందేహమే. 1991 నుంచి సరళికుత ఆర్థిక విధానాలు (లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్)చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేయడం జరుగుతున్నది. 2013లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 17.3 లక్షల ఉద్యోగాలు ఉండగా 2022 నాటికి ఉద్యోగాలు 10 లక్షలకు తగ్గిపోయాయి. అందులోనూ కాంట్రాక్టు కార్మికులుగా 43% మందికి నియామకాలు జరిగాయి. ఇలా దేశంలో మెల్లగా ప్రైవేటు రంగం విస్తరించి కార్పొరేట్ రంగానికి పునాదులు బలంగా ఏర్పడడంతో ఉద్యోగ కల్పన లేక నిరుద్యోగులు గ్రిగ్ వర్కర్లుగా జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలైన తిండి, వసతి, విద్యా, వైద్యం ఏ మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగం. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. తద్వారా ప్రజల ఆదాయాలు, దేశ ఆదాయం పెరిగి ఆర్థిక వ్యవస్థ స్థాయి ఐదవదా, నాలుగవదా అనేది నిర్ణయింపబడుతుంది. అంతేగాని దేశంలో పేదరికం, నిరుద్యోగిత విపరీతంగా ఉండి ఆర్థిక వ్యవస్థ ఎంత పెద్దదైనా ఏమి ప్రయోజనం.

# అజరామరాలు ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ. పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్గంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 - సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి. జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట.రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా



చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తుంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986-90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి - కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ - కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయ స్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

# సిసలైన ప్రజాస్వామికవాది రావి

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951-52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరఫున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏకసభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండేవి. ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతినిధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం. 1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని ఆ సందర్భంలో నిర్ణయించారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది. ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొనసాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 - సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త. ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతి కోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి - భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరాబాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళారు. నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం చేసిన శ్రమ అనిర్వచనీయం. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసారు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన 8వ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించారు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఆంధ్ర మహాసభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచారు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్ర మహాసభ అతివాద, మిత వాద శిబిరాలుగా చీలి పోయింది. మహాత్మాగాంధీ హైదరా బాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించిన దేశభక్తులు రావి. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి, 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగిం చాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను ఎన్నటికీ వీరతెలంగాణ వాదిగానే ఉంటానని చాటి చెప్పారు. గాంధేయవాది అయిన రావి తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతు కూలీలకు పంచిపెట్టారు. తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించ రాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని, ఆమె తన అభీష్టానుసారం జీవించవచ్చునీ, అలాగే తన అస్థికలను గంగా నదిలో కలప వద్దని, పొలంలో చల్లితే చాలనీ వీలునామా రాసిన సామాజిక సంస్కర్త రావి, 1991, సెప్టెంబర్ 7 న తుదిశ్వాస విడిచారు.

## సంకట నివారకుడు వినాయకుడు

త్రిగుణాత్మకం స్వరూపుడు , త్రైమూర్త్య భావనతో విరాజిల్లుతున్న వినాయకుడు వైదిక కాలం నుండి భారతా వనిలో ఆది దైవ స్వరూపంగా ఉపాసించ బడుతున్నాడు. ప్రకృతిలో రజస్తమో గుణాది స్వరూపు డైన విఘ్నేశ్వరుని ' గుణేశుడు ' అని అభివర్ణించారు. కాలక్రమేణ గణేశు డు అయినాడు. గాణాపత్యం సంప్రదాయానుసారం గణము అనగా సత్య రజస్తమో గుణ సమ్మేళనం. ఈ త్రిగుణాధిపతి విఘ్నేశ్వరుడు పురాణేతిహాసాల బట్టి సకల దేవతా గణాలకు అధిపతి కనుక గణపతి సార్థక నామధేయం కలిగింది. లింగ పురాణం ప్రకారం బలగర్వితులైన రక్కసులు, స్వర్గ లోకాన్ని ఆక్రమించి, దేవతలను అష్ట కష్టా లకు గురి చేయగా వారు పరమ శివుని ప్రార్థించగా, ఆయన రాక్షస సంహారానికి గణపతిని సృష్టించి, రాక్షసులను సంహరించ మనగా , అందులో తన ప్రమేయం లేదని, ఆగ్రహించిన పార్వతి, పరమేశ్వరునిపై కోపాన్ని గణపతిపై ప్రదర్శించి, ఏనుగు తలతో , బాన కడుపు తో , వికార రూపుడై ఉండునటు శ పించగా, చింతా క్రాంతుడైన గణేశుని, శివు దూరడించి, సకల దేవత గణాధిపతిగా, సకల విఘ్న నివారణ దైవంగా అనుగ్రహించాడు. మరో కథనం ప్రకారం గజాసురుని సంహరించి, పరమేశ్వరుని అనుగ్రహంతో పార్వతి చేత పిండి బొమ్మగా చేయబడి, ప్రాణాలు కోల్పోయిన గణపతి, గణాసురుని తలతో పునరుజ్జీవితుడైనట్లు ప్రచారంలో ఉంది. పార్వతీ పరమేశ్వరులు విహరిస్తూ కొలనులో ఉండగా, గజదంపతుల శృంగారాన్ని చూచి మైమరచి, తామూ అదే రూపాలతో క్రీడించగా గజముఖుడైన గణపతి ఆవిర్భవించినట్లు ఐతిహ్యం. గణపతి, పరమేశ్వరునికి తనయుడే కాకుండా విష్ణు రూపుడు కూడా. " శుక్లాం బరధరం విష్ణుం, శశివర్ణం" అన్న ప్రస్తుతి నిరంతరం పఠితమే. పృధ్వీతత్వం ప్రధానంగా కలవారు పరమేశ్వరుని, జలతత్వం కలవాడు గణపతిని, తేజస్తత్వం కలవారు దుర్గా మాతను, వాయుతత్వం కలవారు సూర్యుని, ఆకాశ తత్వం కలవారు విష్ణువు ను ప్రార్థిస్తు ఉండగా , కేవలం ఒక దేవతా మూర్తి కి ఏ శుభకార్యంలో నైనా, తొలి పూజ గావించడం పాంచభౌతిక శరీరధారు లైన మానవులు ఆచరించే సంప్రదాయం, ప్రత్యేకం. సకల దేవతా మూర్తి యైన గణేశుని శుభకార్యాలో తొలి పూజార్హుని చేయడం సనాతన ఆచారం. భాద్రపద శుక్లపక్ష చవితి నాడు గజాసుర సంహారం చేసినందున ఆనాటి నుండే గజానన పూజ ప్రారంభ మైనట్లు కథనం. భాద్రపద శుద్ధ చవితినాడు గణా అధిపతియైన విఘ్నేశ్వరునికి యథా విధిగా ఏకవింశతి పత్రాలతో అర్చించి, తరించడం భారతా వనిలో తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతికి ప్రతీక. వినాయక చవితి జాతీయ సమైక్య పర్వదినంగా లో కమాన్య తిలక్ లాంటి నాయకులు నిర్వహించారు. భారత దేశంలోనే కాక , విదేశాలలోనూ వినాయకుని ఆరాధన ఉంది.

# తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి బాధాకరం

**పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంధు మిత్రులు హాజరు**

**పాత్రికేయులు పాల్గొని జిట్ట బాలకృష్ణారెడ్డి పార్థివదేహానికి నివాళులు**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ఉద్యమ నేత జిట్ట బాలకృష్ణారెడ్డి మృతి బాధాకరమని మున్సిపల్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు మడుపు వేణుగోపాల్ రావు, టియుడబ్ల్యూ జె 143 నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జిట్టా చేసిన సేవలను మడుపు వేణుగోపాల్ రావు గుర్తు చేసుకుని మాట్లాడుతూ ఉద్యమం కోసం, ప్రజల కోసం సర్వస్వం పోగొట్టుకున్న నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి అనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. రాజకీయాలలో ప్రజలను ముంచి కోట్ల రూపాయలు సంపాదించిన నాయకులను చూశాం కానీ నమ్ముకున్న ప్రజల కోసం కోట్ల రూపాయల ఆస్తులను పోగొట్టుకున్న నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మాత్రమే. అనేక కుట్రల కారణంగా రాజకీయంగా మీరు చట్ట సభల్లోకి వెళ్ళక పోవచ్చు కానీ తెలంగాణ ఉన్నంతకాలం



ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, పి.రాంచందర్, నరేందర్ రెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తూర్కయంజాల్,సెప్టెంబర్ 07(శాసన సభ ):** తూర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు.మున్సిపల్ పరిధిలోని 8 వార్డులల్లో శుక్రవారం రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్ తో కలసి 6 కోట్ల 75 లక్షలు వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు.






ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య , కడారి శ్రీలత అనిల్ కుమార్, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి ,తాళ్ల పల్లి సంగీత మెహన్ గుప్త,కంబాలపల్లి ధనరాజ్ గౌడ్, బండారి బాలరాజ్,నక్క శివలింగం గౌడ్,మేతరి అనురాధ దర్శన్, కొంద్రు మల్లేష్, భాగ్యమ్మ ధనరాజ్, రేవెల్ల హరిత యాదగిరి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి,బొక్క రవీందర్ రెడ్డి, నరాని కవిత శేఖర్ గౌడ్, పుల్లగుర్రం కీర్తన విజయనంద్ రెడ్డి, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి,రంగారెడ్డి, వెంకట్ రెడ్డి, వాసు, రాజు గౌడ్, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల వల్లే మంగ పిల్లలతో ఆత్మహత్య

**మంగ చిన్న కొడుకు చెరువులో నుండి రాయి పట్టుకుని పైకి వచ్చిన విగ్నేష్**



**బ్రహీంపట్నం, సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం చెరువు దగ్గరకు ముగ్గురు పిల్లలతో వచ్చి చెరువులో దూకి గురువారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే. మంగ చిన్న కొడుకు విగ్నేష్ రాయి పట్టుకొని పైకి రావడం జరిగింది. అక్కడ ఉన్న ప్రజలు, పోలీస్ సహాయంతో బాబును రక్షించారు. మిగతా ముగ్గురు నీట మునిగి చనిపోయారు. అయితే గురువారం రాత్రి మంగ, శరత్ లను బయట తీయడం జరిగింది. మంగ కూతురు లావణ్య చెరువులో కంపచెట్లల్లో ఇరుకోవడం వల్ల శుక్రవారం ఉదయం 11:30 డిఆర్ఎఫ్, ఇబ్రహీంపట్నం పోలీసుల సహకారంతో లావణ్యను బయటికి తీసారు. మంగ అన్నయ్య సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల ప్రధమ సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ ప్రతినిధి** శుక్రవారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇబ్రహీం పట్నం కళాశాల నూతన ప్రథమ సంవత్సర విద్యార్థుల స్వాగత కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంతో ప్రిన్సిపాల్ శ్రీ భూపాల్ రాజు మాట్లా డుతూ విద్యార్థులు పరస్పర స్నేహభావంతో చదువుకుని కళాశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు బోధించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయని

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భూపాల్ రాజు తెలిపారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**కొండమల్లేపల్లి ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏరుకొండ రాము**



**కొండమల్లేపల్లి సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సుశీల యాదవ్ అనే మహిళ హైదరాబాదులోని డిఆర్డిఓ అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. అత్యవసరంగా ఏబీ నెగటివ్ బ్లడ్ కావాలని ఫోన్ చేయడంతో వెంటనే స్పందించిన కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏరుకొండ రాము హైదరాబాదులోని హాస్పిటల్ కి వెళ్లి శుక్రవారం రక్తదానం చేయడం జరిగింది. ఇప్పటికి 14 సార్లు రక్తదానం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు కుటుంబ సభ్యులు అభినందించారు.

## తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ గా ఆకునూరి మురళి

**హైదరాబాద్, సెప్టెంబర్ 06(శాసన సభ ):** కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన నాయకులకు పదవులు దక్కాయి. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ మాజీ ఐపీఎస్ అధికారి ఆకునూరి మురళి, వ్యవసాయకమిషన్ చైర్మన్ గా కోదండరెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ గా జి.నిరంజన్ నియమించింది.ఈ మేరకు శుక్రవారం రాత్రిఉత్తర్వులు జారీ చేసింది

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**శాసన సభ, రంగా రెడ్డి కలెక్టరేట్:** వినాయక చవితి సందర్భంగారంగా రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిదేవుడైన వినాయకుడు సర్వవిఘ్నాలను తొలగించి జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**తుర్కయంజాల్,సెప్టెంబర్ 6 (శాసనసభ )** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకొని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని, విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఇంటిలో మట్టి గణపతి ప్రతిమను పూజించాలన్నారు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి





**ఆదిబట్ల,సెప్టెంబర్6 శాసనసభన్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో 11 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలోనే ఆదిభట్ల మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ నల్ల వోలు లావణ్య పాండురం గారెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, సాయిబాబా గౌడ్, రజనీకాంత్ గౌడ్,జమ్మ శ్రీశైలం, గజ్జల నరసింహ, మహేందర్ రెడ్డి, ప్రభాకర్, నరేందర్ గౌడ్ ,కోరే నరసింహ్మా, ఏఈ వీరాంజనేయులు, కమిషనర్ బాలకృష్ణ, గ్రామ పెద్దలు, మున్సిపాలిటీ సిబ్బంది,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కంటి చంద్రయ్య సేవలు మరువలేనివి

**బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్**



**చింతపల్లి, సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ ప్రతినిధి** బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో శుక్రవారం జరిగిన చంద్రయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రయ్య చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రవీంద్రకుమార్ మాట్లాడుతూ చంద్రయ్య గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ తలలో నాలుకలాగా, ప్రజలలో ఒకడిగా, ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. చంద్రయ్య లేని లోటు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, భౌతికంగా ఆయన మన ముందు లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఉజ్జిని విద్యాసాగర్ రావు, వింజమూరు రవి, దండేటికర్ విజయ ప్రసాద్, దండేటికర్ మోహన్, బిచ్చ నాయక్, ఆరెకంటి రాధాకృష్ణ, ఏ జంగయ్య, వీరయ్య, శంకరయ్య, పోలే చిన్న, విజయ్ కుమార్, భార్గవ్, మురళీ, లక్ష్మయ్య, వీరేష్, సంజీవ, వెంకటయ్య, అబ్బయ్య, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మంచాల మండల శాఖ సమావేశం



**మంచాల,సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ ప్రతినిధి** శుక్రవారం మంచాల బిజెపి మండలం కేంద్రంపార్టీ ఆఫీసులో సభ్యత నమోదు శక్తి కేంద్ర ఇన్చార్జిల మీటింగ్ ను ఏర్పాటు చేసి సభ్యత్వాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం మంచాల మండల అధ్యక్షులు పాండాల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి పాల్గొని, మాట్లాడుతూ మండలంలోని అన్ని బూతులలో సభ్యత నమోదును శక్తి కేంద్ర ఇన్చార్జులు అధిక సంఖ్యలో చేయాలని చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దనే భాషయ్య, రాష్ట్ర నాయకులు మారగోని శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు నూకం రాజు ముదిరాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, సభ్యత్వ నమోదు కన్వీనర్ బండి రాజు గౌడ్, చివరాల పాండు, ముక్కాల ఐలయ్య, ఓబీసీ మూర్తి మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ యాట రమేష్ ముదిరాజు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ మల్గ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, భూత అధ్యక్షులు బద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ దేవరకొండ పట్టణంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్లో శుక్రవారం పాల్గొన్నటువంటి టీములు దేవరకొండ, కొండమల్లేపల్లి, నిడమనూరు,మిర్యాలగూడ జడ్చర్ల,నల్లగొండ,అచ్చంపేట, చింతపల్లి, వనపర్తి, పాల్గొనడం జరిగింది. ఈరోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముఖ్య సలహాదారులు ఎస్.జయరాం, జిల్లా కోశాధికారి ఎం.భాస్కర్ , జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ .చి రాంబాబు , జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ జానయ్య, ఆర్గనైజర్లు సలీం, సందీప్, పాల్ రాజ్,రాము, హరిబాబు,భాస్కర్ హనుమంతు యూనియన్ మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వైద్యుల అందుబాటులో ఉండాలి

**జ్వరాలు ప్రబలే గ్రామాలను ట్యాగ్ చేసి ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలి**

**సమయ పాలన పాటించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి :** విధుల నిర్వహణలో భాగంగా వైద్యుల షెడ్యూల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగుల వివరాలు ఆన్లైన్ లో నమోదును పరిశీలించారు. ఆసుపత్రి మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ, చిన్న పిల్లలు, ప్రసూతి వార్డులను పరిశీలించి వైద్య చికిత్సలు పొందుతున్న ప్రజలను ఎలాంటి వ్యాధితో బాధపడుతున్నారు, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేపాక గ్రామానికి చెందిన కె లక్ష్మి నారాయణ ఆసుపత్రికి ఎముకలు, న్యూరో వైద్యలను నియమించాలని, ఎం ఆర్ ఐ సేవలు అందుబాటులోకి తేవాలని కోరగా ఖాళీలు భర్తీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చికిత్స పొందుతున్న చల్లగరిక గ్రామానికి చెందిన ఎం అర్చన, 13 సంవత్సరాల బాలికను వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. డెంగీ చికిత్సకు ఆసుపత్రికి వచ్చిన ప్రథమ బాలిక అని, ప్రస్తుతానికి డెంగీ నుండి పూర్తిగా కోలుకున్నదని వైద్యులు తెలుపగా ఆరోగ్యం పూర్తిగా కుదుట పడే వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. మీరు ఎక్కడి నుండి వచ్చారు, ఏం వ్యాధితో బాధపడుతున్నారు, వైద్యసేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకుని చికిత్స పొందుతున్న ప్రజలు చెప్పిన సమాదానానికి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సేవల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రికి కావాల్సిన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి లీకేజీని పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు షిఫ్టుల్లో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించారు. ఆగస్టు నెల్లలో 3578 మందికి ఓపి, 655 మందికి ఇన్ పేషేంట్స్ కు వైద్య సేవలు అందించారని, 122 ఏఎన్సీ, 12 ప్రసవాలు, 8 ట్యూబెక్టమి శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలిపారు. ప్రసవాలు పెంచాలని, ఇందుకొరకు అశాల ద్వారా గర్భిణీ మహిళల జాభితా సేకరించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు, నిర్వహణ బావుందని ఇదే విధముగా అన్ని కాలాల్లో పరిశుభ్రంగా ఉంచాలని అభినందించారు. వ్యాధులు ప్రబలే కాలమని వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పాము, కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్రిమి సంహారక మందులు సేవించి బలవన్మరణానికి పాల్పడుతున్న కేసులు గురించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు ప్రబలే గ్రామాలను ట్యాగ్ చేసి ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వైద్యులు డా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుడిగాలే కారణమని ప్రాథమిక నివేదిక

తాడ్వాయి ఫారెస్ట్ సంగతి

**వరంగల్ :** ములుగు జిల్లాలో టోర్నడో తరహా గాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో ఏటూరు నాగారం మండలం కొండాయి నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు 50వేల చెట్లు నేలకూలాయి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు అడవిలో సర్వే చేపట్టారు.ములుగు ఫారెస్ట్‌పై టోర్నడోలు విరుచుకుపడ్డాయి. తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో దాదాపు 50 వేల చెట్లు నేలకొరిగాయి. సుడిగాలి బీభత్సానికి మహా వృక్షాలు సైతం నేల కూలాయి. సుమారు 200 హెక్టార్లలో ఈ అడవులు విస్తరించాయి. ఆ దృశ్యాలు చూసి అధికారులే షాకయ్యారు. నార్మల్ గాలులకు ఈ చెట్లు నేలకొరగవని, బలమైన సుడిగాలులు మాత్రమే వీటిని కూల్చితాయన్నది అధికారుల మాట.అక్కడి పరిస్థితి గమనించిన అధికారులు గంటకు 150 నుంచి 200 కిలోమీటర్ల వేగంగా గాలులు వీచినట్టు భావిస్తున్నారు. ఒకేసారి భారీ స్థాయిలో దాదాపు 50 వేల చెట్లు కూలిపోవడంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై డీఎఫ్ఓ రాహుల్ జాదేవ్ ఆధ్వర్యంలో టీమ్.. ఉపగ్రహ డేటా, భారత వాతావరణ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులతో పరిశీలన చేస్తున్నారు.ములుగులో వేలాది చెట్లు నెలకొరగడంపై మంత్రి సీతక్క ఆరా తీశారు. సచివాలయం నుంచి అధికారులతో మాట్లాడారు. రెండు రోజుల కిందట ఆ ప్రాంతాన్ని సందర్శించారు మంత్రి సీతక్క. ఈ ఘటన సెప్టెంబర్ ఒకటిన జరిగినట్టు సమాచారం. వేలాది చెట్లు నెలకూలడం పట్ల



విస్మయం వ్యక్తం చేసిన ఆమె, ఈ స్థాయిలో అటవీ సంపద విధ్వంసం జరగడం ఎప్పుడూ లేదన్నారు. వందల ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్న మంత్రి, విచారణకు ఆదేశించినట్టు తెలిపారు.డ్రోన్ కెమెరాల సహాయంతో నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సుడిగాలి గ్రామాల్లో సంభవించి ఉంటే పెను విధ్వంసం జరిగేదని, సమక్క సారలమ్మ తల్లుల వల్ల ఊర్ల మీదకు రాలేదన్నారు. చెట్లు నెలకూలడంపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అటవీ ప్రాంతంలో చెట్లను పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని తెలిపారు.

# కరీంనగర్‌లో రైలు బండిలా సర్కారీ స్కూల్

**కరీంనగర్ :** రైలు బోగీని తలపించే విధంగా ఈ పాఠశాల ముందు పెయింటింగ్ వేసి ఉంటుంది...అది చూస్తే ఇళ్ల మధ్యలో రైలు ఉంది ఏంటి అనుకుంటున్నారేమో... అలా అనుకుంటే ముమ్మాటికి తప్పే... ఇది రైలు బోగీని తలపించే ప్రభుత్వ పాఠశాల. అదేంటి పాఠశాలకు ఇలా రైలు బోగిలా తయారు చేయడం ఏంటి అనుకుంటున్నారేమో... ఇది విద్యార్థులను ఆకర్షించేందుకు ఒక కొత్త రకమైన ట్రెండ్ అనే చెప్పవచ్చు.ప్రభుత్వ పాఠశాలలు అంటే పగుళ్లతో ఉండే గోడలు, పెయింటింగ్ పోయిన బ్లాక్ బోర్డ్, పెచ్చులు ఊడిపోయే ఉండే స్లాబులు, కింద కూర్చోబెట్టి చదివించే సాంప్రదాయం ఇవన్నీ ఒకప్పటి మాట. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారు ఇందులో భాగంగానే విద్యార్థులను ఆకర్షించేందుకు కొంతమంది ఉపాధ్యాయులు తమ సొంత ఆలోచనతో విద్యార్థులను ఆకర్షించేందుకు వినూత్న తరహాలో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు...అయితే ప్రస్తుతం మనం చూస్తున్నది కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. ఈ పాఠశాల ముందు వైపు నుంచి చూస్తే అచ్చం రైలుబోగిలా కనిపిస్తుంది కానీ లోపలికి వెళితే తెలుస్తుంది. లోపల కూర్చుని విద్యార్థులు వారికి బోధించే ఉపాధ్యాయులను చూస్తే తెలుస్తుంది ఆహా ఇది పాఠశాల అని. అయితే ఈ ప్రాథమిక పాఠశాలలో గతంలో విద్యార్థులు సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఈ క్రమంలోనే విద్యార్థులను ఆకర్షించాలని ఒక వినూత్న ఆలోచనతో ఇలా రైలు బోగి పెయింటింగ్ వేయించారని అంటున్నారు పాఠశాల హెడ్మాస్టర్ రాజేందర్.రామడుగు మండలంలో ఉండే ప్రాథమిక పాఠశాలలో 2019లో ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు రాజేందర్. అప్పుడు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఒక వినూత్నమైన ఆలోచనతో ఇలా రైలు బోగి లాంటి పెయింటింగ్ వేయించి విద్యార్థులను ఆకర్షించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని అంటున్నారు. అయితే పెయింటింగ్



వేయించిన కొద్ది రోజులకే కరోనా మహమ్మారి సోకడంతో దేశవ్యాప్తంగా లాక్ డౌన్ వచ్చిందని అన్నారు. లాక్ డౌన్ తర్వాత పాఠశాలలు తెరిచాక విద్యార్థుల సంఖ్య కొంతవరకు పెరిగిందని అన్నారు. అయితే ఇది గమనించిన విద్యాశాఖ అధికారులు తన వినూత్నమైన ఆలోచనను అభినందించారని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ పాఠశాల లోపల ఉండే క్లాస్ రూముల్లో కూడా విద్యార్థులకు కావలసిన తరగతులు యొక్క సిలబస్ కూడా వాల్ పెయింటింగ్ రూపంలో ఉంటుందని ఒకవేళ విద్యార్థులు పుస్తకాలు తెచ్చుకోకపోయినా వాల్ పెయింటింగ్ చూస్తూ చదువుకోవచ్చని అన్నారు అయితే ఈ పెయింటింగ్ కూడా వేసింది ఒక ఉపాధ్యాయుడే అని అన్నారు. అయితే ఈ పెయింటింగ్ కావలసిన ఖర్చు కూడా కొంతవరకు తమ సొంత డబ్బునే ఉపయోగించామని విద్యార్థుల సంఖ్య పెరగడానికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఉపాధ్యాయుడు రాజేంద్రన్నారు. అయితే మేము ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాము, జీతం తీసుకుంటున్నాము, మా పని అయిపోయింది, అని అనుకునే వాళ్ళు చాలామంది ఉంటారు. కానీ తమ సొంత డబ్బుతో డెవలప్ చేయాలనుకునేవారు కొంతమంది ఉంటారు అయితే ఇటువంటి వారికి మరింత ప్రోత్సాహం కల్పిస్తే రెట్టింపు ఉత్సాహంతో కర్తవ్యం నిర్వహించే అవకాశం ఉంటుంది అయితే ఇలా చేసేవారికి మనం ఒక హాట్సాఫ్ చెప్పాల్సిందే...

## సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు**



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 6 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ప్రస్తుతము వానాకాలంలో ఈ మధ్య కురుస్తున్న తుఫానుల కారణంగా కొత్తనీరు ప్రవహించడం లేదా నిల్వ ఉండడం కానీ జరగడం వల్ల డయేరియా మరియు డెంగు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు గారు ఈరోజు దుబ్బచర్ల,లేమూరు, రాచలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరిగినది. ప్రతి దగ్గర వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ కేసుల నివారణ కొరకు చేయవలసిన చర్యల గురించి సిబ్బందికి తెలియజేశారు. ప్రధానంగా ఫీవర్ సర్వే చేస్తూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సిబ్బందితో కలిసి పనిచేసే అన్ని శాఖలను కలుపుకుంటూ ప్రజలను ఈ వ్యాధులను బారిన పడకుండా చైతన్యం చేయాలని సూచించారు. తప్పకుండా డ్రై డే ఫ్రైడే పాటించాలని తాగే నీటిని కాచి చల్లార్చి తాగే విధంగా చూడాలని సూచించారు. వీటితో పాటుగా నిత్యం జరిగే మాత శిశు సంరక్షణ చర్యలను కూడా కంటిన్యూగా చేయవలెనని సూచించారు. ఈ సీజన్లో వచ్చే వ్యాధుల నుండి ప్రజలు వాళ్లకు వారుగానే ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా వారికి నచ్చజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విస్కీ ఐస్ క్రీమ్ ఇద్దరు అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఇప్పటి వరకు గంజాయితో చాక్లెట్లు తయారు చేసి పిల్లలకు మాదక ద్రవ్యాలు విక్రయించిన ముఠాలనే చూశాం. ఇప్పుడు మరో రకంగా పిల్లలకు యువతను పక్కదారి పట్టిస్తోంది. ఐస్క్రీమ్‌లో విస్కీ పెట్టి అమ్ముతున్న విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లో విస్కీ ఐస్‌క్రీమ్ అమ్ముతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వన్ అండ్ ఫైవ్ ఐస్‌క్రీమ్ పార్లర్‌లో సోదాలు చేసిన అధికారులు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చారు. చిన్నారులు, యువతే టార్గెట్‌గా వీటిని విక్రయిస్తున్నట్టు పోలీసులు విచారణలో తేలింది. అరవై గ్రాముల ఐస్‌క్రీమ్‌లో వెయ్యి మిల్లీ గ్రాములు విస్కీని కలుపుతూ విక్రయిస్తున్నారు. వీటిని యువతకు, పిల్లలకు అలవాటు చేయడానికే వీళ్లు ప్రయత్నిస్తున్నట్టు విచారణలో తేలింది. ఇలాంటి ఐస్‌క్రీమ్‌కు అలవాటు పడిన పిల్లలు, యువత ఎగబడుతున్నట్టు పోలీసులు గుర్తించారు. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో అన్న కోణంలో పోలీసుల దర్యాప్తు సాగుతోంది. పార్లర్‌పై దాడి చేసిన పోలీసులు 11.5 కేజీల విస్కీ ఐస్ క్రీమ్ స్వాధీనం చేసుకున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 1లోని వన్ అండ్ ఫైవ్‌లో హరికే కేఫ్ ఐస్ క్రీమ్ పార్లర్ ఉంది. ఇందులోనే ఈ విస్కీ ఐస్ క్రీమ్ అమ్ముతున్నారు. ఒక కేజీ ఐస్ క్రీమ్‌లో 60ఎత్రీ 100 పేపర్ విస్కీని కలుపుతున్నారు. దాన్ని ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. యూత్‌ను టార్గెట్ చేసుకొని తయారు చేస్తున్న ఈ ఐస్‌క్రీమ్ సేల్స్ పెంచుకోవడానికి సోషల్ మీడియలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ యాడ్‌లు చూసిన యువత భారీగా వచ్చి ఐస్‌క్రీమ్ టేస్ట్ చేస్తున్నారు. ఒకసారి అలవాటు పడిన వారంతా వస్తూనే ఉన్నారు. ఆఫ్ కేజీ విస్కీ ఐస్ క్రీమ్ లను 23 పీసులు సీజ్ చేశారు అధికారులు. విస్కీతో ఐస్ క్రీమ్ తయారు చేసిన వ్యక్తుల్లో దయాకర్ రెడ్డి, శోభన్ ఉన్నారు. ఈ ఐస్ క్రీమ్ పార్లర్‌ను శరత్ చంద్రారెడ్డి అనే వ్యక్తి నడిపిస్తున్నట్టు తెలుస్తోంది.

## మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య

**అగ్రికల్చరల్ కార్యాలయం ఆవరణలో చెట్టు కు ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య**

**రుణమాఫీ కాలేదని ఆవేదన తో ఆత్మహత్య**

**మేడ్చల్ :** రుణ మాఫీ నియమ నిబంధనలు ఓ ప్రాణం తీసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లో చిట్టాపూర్ గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి రైతు ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో ఇనుప మెట్లకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రాథమిక దర్యాప్తు లో మృతుడు సిద్దిపేట్ జిల్లా చిట్టాపూర్ గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి(52) గా గుర్తింపు.మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో తన భార్య మంజుల కొడుకు లితిన్ రెడ్డి తో నివాసం ఉంటున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు సురేందర్ రెడ్డి కి అతని సుశీలా తల్లి కి ఇకే రేషన్ కార్డు కావున ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం ఎవరో ఒక్కరికే రుణ మాఫీ అవుతుంది, అందులో అమ్మ సుశీల కే రుణ మాఫీ అయ్యింది తనకు కాలేదని మనస్తాపం తో ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని సోదరుడు రవీందర్ రెడ్డి తెలిపారు.... సంఘటన స్థలాన్ని మేడ్చల్ ఏ.సి.పి పరిశీలించారు...అనంతరం మేడ్చల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతుని తల్లి కి తనకు ఒకటే రేషన్ కార్డు కావున తనకు రుణమాఫీ కానందుకే ఆత్మహత్య కు పాల్పడినట్లు తెలుస్తుంది. దర్యాప్తు ప్రారంభించామని మేడ్చల్పి సీఐ సత్యనారాయణ తెలిపారు

## జయనగర్ లో ఉద్రిక్తత

**కమ్యూనిటీ హాల్ దగ్గర నిర్మాణాలు.. అడ్డుకున్న ఎమ్మెల్యే**

**రంగారెడ్డి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి జయ నగర్ లో ఉద్రిక్తత నెలకొంది. జయ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద వినాయక మండపం చుట్టూ రేకులు వేస్తున్న వారిని స్థానిక కాలనీవాసులు అడ్డుకున్నారు. తమకు హై కోర్టు ఆర్డర్ ఉందంటూ నిర్వహకులు టెంపరరీ ప్రహరీ ఏర్పాటు చేస్తున్నారు. విషయం తెలిసి సంఘటన స్థలానికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీచేరుకున్నారు. టెంపరరీ ప్రహరీ నిర్మిస్తున్న ప్రైవేట్ వ్యక్తులను అడ్డుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులు కోర్టు ఆర్డర్ ఉంది అని రేకులు ఎలా వేస్తారు అని అడ్డుకున్నారు. లేఔట్ ప్రకారం కాలనీ కోసం వదిలిన ల్యాండ్ ను తమదంటూ ప్రైవేటు వ్యక్తులు రావడం పై అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. తమకు హైకోర్టు నుంచి ఆర్డర్ ఉందని ప్రవేట్ వ్యక్తులు చెబుతున్నారు.

# ఫైట్స్ పీక్‌కు చేరిందా

**కాకినాడ :** పిఠాపురంలో వంద రోజుల్లోనే రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించాయి. జనసేన, టీడీపీ క్యాడర్ మధ్య నువ్వా? నేనా అన్నట్లుంది వ్యవహారం. ఒకరకంగా టీడీపీని జనసేన స్థానిక నేతలు దూరం పెడుతుంటే, ఇటు టీడీపీ నేతలు కూడా జనసేన లోకల్ లీడర్స్ ను ఇప్పటికే బాయ్ కాట్ చేశారు. అధికారంలోకి కూటమి వచ్చి వంద రోజులు కాకముందే పిఠాపరంలో టీడీపీ, జనసేన ఫైట్ పీక్స్ కు చేరింది. అధినాయకత్వం మాత్రం బాగానే ఉన్నప్పటికీ నియోజకవర్గంలో మాత్రం నేతలు రెండు చీలిపోయారు. మాజీ ఎమ్మెల్యే వర్మను జనసైనికులు దూరం పెడుతుండగగా, ఇందుకు టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జోడి సజావుగానే ఉంది. ఇద్దరూ సమన్వయంతో పనిచేసుకుంటూ వెళుతున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినా పవన్ కల్యాణ్ కు పూర్తి స్థాయిలో బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఆయనను దూరం చేసుకునే ఏ చిన్న పనిని కూడా చంద్రబాబు చేయడం లేదు. అన్నింటా పవన్ కల్యాణ్ కు చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ కూడా అదేస్థాయిలో చంద్రబాబుకు గౌరవం ఇస్తున్నారు. ఆయన మీద వైసీపీ విమర్శలు చేసినా జనసేనాని ఊరుకోవడం లేదు. ఇద్దరు అగ్రనేతలు ఆ స్థాయిలో ఉంటే పిఠాపురంలో మాత్రం పరిస్థితి మాత్రం తేడాగా ఉంది. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం కావడంతో ఎక్కువగా ఆయన విజయవాడలోనే ఉంటున్నారు. దీంతో పిఠాపురం నియోజకవర్గంలో సమస్యలను మాజీ ఎమ్మెల్యేగా వర్మ పట్టించుకుంటున్నారు. మరి పవన్ కల్యాణ్ ఆయనకు ఆ బాధ్యతలు అప్పగించారే ఏమో? తెలియదు కాని.. అధికారుల వద్దకు వెళ్లడం కాని, పనులు చేయడం వంటివి మాజీ ఎమ్మెల్యే వర్మ చూసుకుంటున్నారు. గతంలో తాను ఎమ్మెల్యే కావడంతో తనకు పరిచయమున్న అధికారులతో పనులు చేయిస్తున్నారు. అయితే దీనిని జనసైనికులు అడ్డుపడుతున్నారు. ఎమ్మెల్యే తమ పార్టీకి చెందిన వారని, టీడీపీ నేతల మాటలు ఎలా వింటారంటూ అధికారులపై వత్తిడి తెస్తున్నారు. దీంతో అధికారులు కూడా నిస్సహాయ స్థితిలో ఉన్నారు.మరోవైపు జనసేన పిఠాపురంలో నిర్వహించే కార్యక్రమాలకు, చివరకు ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా వర్మను పిలవకపోవడంతో ఆయన అనుచరుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుంది. పొత్తులో భాగంగా తనసీటును త్యాగం చేసిన వర్మకు ఇలాంటి గౌరవిమిస్తారా? అంటూ నేరుగా మండిపడుతున్నారు. వర్మ కూడా జనసేన నేతలపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అసలు ఎన్నికల సమయం నుంచే కొంత గ్యాప్ ఉంది. అది అధికారంలోకి రాగానే మరింత పెరిగింది. ఇప్పుడు ఇంకా రెండు పార్టీల క్యాడర్ దూరమయినట్లే కనిపిస్తున్నాయి. పిఠాపురం విషయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుంటే తప్ప ఈ సమస్యకు చెక్ పడే అవకాశం లేదు.


## బిజినెస్

# ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్స్‌పై అదిరిపోయే డిస్కౌంట్



వినాయక చవితి వచ్చేసింది. దీంతో గత కొద్ది రోజులుగా వాహనాలపై మొబైల్ ఫోన్స్ పై అలాగే పలు ప్రోడక్ట్ లపై భారీగా డిస్కౌంట్ లను అందిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. అందులో భాగంగానే గణేష్ చతుర్థిని పురస్కరించుకుని ఓలా ఎలక్ట్రిక్ సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు ఆఫర్ ప్రకటించింది. ఓలా ఎస్ 1 ప్రో, ఎస్ 1 ఎక్స్, ఎస్ 1 ఎక్స్ ప్లస్ మోడళ్లపై రూ .5,000 తగ్గింపును అందిస్తోంది. అలాగే ఎంపిక చేసిన రాష్ట్రాల్లో ఎక్స్ఛేంజ్ బోనస్ లు, బ్యాంక్ డిస్కౌంట్లు సెప్టెంబర్ 30 వరకు చెల్లుబాటు అవుతాయి. ధర తగ్గింపుతో పాటు కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఈ నెలలో ఓలా అందిస్తున్న బ్యాంక్ ఆఫర్లు, ప్రయోజనాలకు అదనంగా ఉంటాయి. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఈ ఫెస్టివల్ డిస్కౌంట్ అందుబాటులో ఉంటుంది. అయితే పండుగ సందర్భంగా ఈ ఆఫర్ ను మరిన్ని రోజులు పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ డిస్కౌంట్లు కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని గమనించడం ముఖ్యం. ఇకపోతే డిస్కౌంట్ వివరాల విషయానికొస్తే..ఓలా ఎలక్ట్రిక్ ఓలా ఎస్ 1 ప్రోపై రూ .5,000 ముందస్తు తగ్గింపును అందిస్తోంది. ఎస్ 1 ఎక్స్ ఎస్ 1 ఎక్స్ ప్లస్ మోడళ్లపై రూ .5,000 తగ్గింపును ఇస్తోంది. దీంతో స్కూటర్ల ధరలు రూ.96,999, రూ.89,999 కు తగ్గాయి. అలాగే పాత ద్విచక్ర వాహనాన్ని కొత్త ఎస్ 1 ప్రోతో మార్చడంపై రూ .12,000 ఎక్స్ఛేంజ్ బోనస్ పొందవచ్చు. ఎస్ 1 ఎక్స్ పై రూ .8,000 బోనస్ కూడా లభిస్తుంది. ఎక్స్ఛేంజ్ విలువలో 30 శాతం వరకు లేదా సంబంధిత బోనస్ మొత్తాన్ని అందిస్తామని ఓలా తెలిపింది. అంతేకాకుండా బైక్ మేకర్ యాక్సెసరీస్ పై 25శాతం తగ్గింపును అందిస్తోంది. అదేవిధంగా ఓలా స్కూటర్లపై బ్యాంక్ ఆఫర్లు కూడా వర్తిస్తాయి.

## ఒక్క నెలలో 27వేల మంది టెకీలపై వేటు



టెక్ రంగంలో కొత్త ఉద్యోగాల సృష్టి ఏమో కానీ.. ఉన్న ఉద్యోగులకు అసలు భద్రత లేకుండా పోయింది. గడిచిన ఒక్క ఆగస్టు నెలలోనే ప్రపంచ వ్యాప్తంగా 27వేల మంది ఐటి ఉద్యోగులు రోడ్డున పడ్డారు. కృత్రిమ మేధా (ఎఐ)పై దృష్టి కేంద్రీకరించడం సహా వ్యయాలను తగ్గించుకోవాలనే లక్ష్యంతో అనేక టెక్ కంపెనీలు తమ ఉద్యోగులపై వేటు వేశాయి. ఒక్క నెలలోనే సుమారు 40 కంపెనీలు 27 వేల మంది సిబ్బందిని తొలగించాయి. ఇందులో ఇంటెల్, ఐబిఎం, సిస్కో వంటి దిగ్గజ సంస్థలు సహా పలు స్టార్టప్ కంపెనీలూ ఉన్నాయి. మరికొన్ని కంపెనీలు ఉద్యోగులపై వేటు వేసే పనిలో ఉన్నాయి. కరోనా తర్వాత అనేక కంపెనీలు భారీగా ఉద్వాసనలు చేపట్టాయి. మళ్లీ ఈ ఏడాది ప్రారంభంలో తొలగింపులకు పాల్పడ్డాయి. అమెజాన్, ట్విట్టర్, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ తదితర ఎన్నో దిగ్గజ కంపెనీలు ఉద్యోగుల్ని తొలగించాయి. భారత్‌కు చెందిన ప్రముఖ ఐటి సంస్థలూ ఉద్యోగుల సంఖ్యను భారీగా తగ్గించుకున్నాయి. తాజాగా గడిచిన నెలలో మళ్ళీ ఉద్వాసనలకు పాల్పడటం ఈ రంగంలోని వారిని తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ దాదాపు 422 కంపెనీలు సుమారుగా 1,36,000 కంటే ఎక్కువ మందికే ఉద్వాసన పలికాయని అంచనా.

## క్రెడిట్ కార్డు నియమాలను మార్చిన ఆర్బీఐ




సాధారణంగా బ్యాంకులు క్రెడిట్ కార్డులు జారీ చేసే ముందు మీకు నచ్చిన కార్డు కాకుండా బ్యాంకు సెలెక్ట్ చేసిన కార్డులనే అందజేస్తుంది. అయితే మీకు క్రెడిట్ కార్డు జారీ చేసే బ్యాంకు ఎలాంటి కార్డు ఇస్తుందో మీ వద్దకు వచ్చే వరకు తెలియదు. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమాలను మార్చింది. వినియోగదారులు వారికి నచ్చిన క్రెడిట్ కార్డులను ఎంచుకునే ఆప్షన్‌లను కల్పిస్తుంది. ఇప్పుడు మీకు నచ్చిన కార్డ్ నెట్‌వర్క్‌ను ఎంచుకునే స్వేచ్ఛ లభిస్తుంది. మీరు మీ క్రెడిట్ కార్డ్ కోసం ఏదైనా నెట్‌వర్క్ వీసా లేదా మాస్టర్ కార్డ్ లేదా రూపేని ఎంచుకోవచ్చు. ఈ మేరకు మార్చిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సర్క్యులర్‌ను జారీ చేసింది. దీని ద్వారా, బ్యాంకులు, నాన్-బ్యాంక్ క్రెడిట్ కార్డ్ జారీచేసేవారు కార్డ్ నెట్‌వర్క్‌లతో ప్రత్యేక ఒప్పందాలు చేసుకోకుండా నిషేధించారు. క్రెడిట్ కార్డ్‌లను జారీ చేసే బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కస్టమర్‌లు తమకు నచ్చిన క్రెడిట్ నెట్‌వర్క్‌ను ఎంచుకునే అవకాశాన్ని కల్పించాలని ఆర్‌బిఐ సూచించింది. చాలా కాలంగా క్రెడిట్ కార్డ్‌లను జారీ చేసే బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలలో వీసా, మాస్టర్‌కార్డు మొదటి ఎంపిక. రూపే నెట్‌వర్క్ విస్తరణతో వారు ఇప్పుడు పోటీని ఎదుర్కొంటున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ చర్యతో కస్టమర్లు లాభపడతారని నిపుణులు చెబుతున్నారు. ఈ నియమం అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌కు మినహాయించబడింది.

# ఆ ఇన్సూరెన్స్‌తో కుటుంబానికి ఆర్థిక భరోసా




భారతదేశంలో జీవిత బీమా అంటే బీమా వ్యవధి పూర్తయ్యాక మనకు ఎంత వస్తుంది? అని ఆలోచించే వారే ఎక్కువ. ప్రీమియం తక్కువ ఉన్నా సరే భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునే వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. అయితే టర్మ్ ఇన్సూరెన్స్ వల్ల చాలా లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకున్న క్లెయిమ్ చేసే సమయంలో చేసే ఆలస్యం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆలస్యం నివారించడంతో పాటు టర్మ్ ఇన్సూరెన్స్‌పై ప్రజలను ఆకట్టుకోవడానికి ఇన్‌స్టంట్ పేమెంట్ ఆప్షన్ పెట్టారని చాలా మందికి తెలియదు. ఈ నేపథ్యంలో టర్మ్ ఇన్సూరెన్స్‌లో ఇన్‌స్టంట్ పేమెంట్ గురించి కీలక విషయాలను తెలుసుకుందాం. కుటుంబ పెద్ద మరణించినప్పుడు కుటుంబానికి ఖర్చులను చూసుకోవడానికి తక్షణ ఆర్థిక సహాయం చాలా అవసరం. ముఖ్యంగా బీమా క్లెయిమ్ వచ్చే లోపు ప్రస్తుత ఖర్చుల మేరకు దాదాపు రూ. 1-3 లక్షల మొత్తం అవసరం అవుతుంది. ఈ నేపథ్యంలో టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకున్న సమయంలో ఇన్‌స్టంట్ చెల్లింపునకు అర్హత ఉన్న పాలసీను తీసుకుంటే క్లెయిమ్ చేసే ముందే కొంత సొమ్ము నామినీల అకౌంట్‌లో జమ అవుతుంది. ముఖ్యంగా ఈ సొమ్ము అంత్యక్రియల ఖర్చులు వంటి అత్యవసర ఖర్చులను కవర్ చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పాలసీదారు త్వరిత క్లెయిమ్ ఇంటీమేషన్ ప్రయోజనాన్ని అందించే ప్లాన్‌ను ఎంచుకోవాలి. పాలసీదారు మరణించిన తర్వాత బీమా కంపెనీకి సమాచారం అందించాలి. సమాచారం అందించిన అనంతరం ఆన్‌లైన్ డెత్ సర్టిఫికేట్, బ్యాంక్ వివరాలు, నామినీకు సంబంధించిన కేవైసీ, పాలసీ డాక్యుమెంట్‌తో సహా అవసరమైన పత్రాలను సమర్పించాలి. ఆ తర్వాత పాలసీ ప్రకారం కుటుంబానికి రూ. 1-3 లక్షలు తక్షణమే చెల్లిస్తారు. ఈ మొత్తాన్ని క్లెయిమ్ చెల్లింపు సమయంలో బీమా సంస్థ మొత్తం హామీ మొత్తం నుంచి తీసివేస్తారు. అంటే రూ. 1 కోటి హామీ మొత్తంలో బీమా సంస్థ రూ. 2 లక్షలను త్వరిత క్లెయిమ్ ఇంటీమేషన్ బెనిఫిట్‌గా చెల్లిస్తే చెల్లింపు సమయంలో ఆధారపడిన వారు క్లెయిమ్ యాక్సెప్ట్ అయ్యాక రూ. 98 లక్షలను పొందవచ్చు. ఈ పాలసీ ముఖ్యంగా ఎన్ఆర్ఐ పాలసీదారులకు అనువుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## స్పోర్ట్స్

# భారత్ చేరిన వెంటనే న్యూజిలాండ్ బిగ్ స్కెచ్




న్యూజిలాండ్ క్రికెట్ జట్టు ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో నిర్వహించే ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 9 నుంచి 13 వరకు జరగనుంది. ఆసియాకు వచ్చిన తర్వాత, న్యూజిలాండ్ ఇద్దరు వెటరన్ కోచ్‌లను తన జట్టులో భాగంగా చేసుకుంది. కివీ జట్టు ఆసియాలో రాబోయే మూడు టెస్టు మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకుని శ్రీలంక మాజీ స్పిన్నర్ రంగనా హెరాత్‌ను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది. అతను సక్లైన్ ముస్తాక్ స్థానంలో వచ్చాడు. టెస్టుల్లో 433 వికెట్లతో హెరాత్ టెస్టు ఫార్మాట్‌లో అత్యంత అనుభవజ్ఞుడైన స్పిన్నర్‌లలో ఒకడిగా నిలిచాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో టెస్టు మ్యాచ్ ఆడిన తర్వాత న్యూజిలాండ్ శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. బ్లాక్‌క్యాప్‌లు అక్కడి దేశవాళీ బౌలర్‌ను తమ జట్టులో భాగంగా చేసుకోవడానికి ఇదే కారణం అంటున్నారు. నోయిడాలో జరగనున్న టెస్ట్ మ్యాచ్ కోసం న్యూజిలాండ్ తన జట్టులో టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్‌ను కూడా చేర్చుకుంది. ఇటీవలే టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా రాథోడ్ పదవీకాలం ముగిసింది. టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను భారత్ గెలుచుకోవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. హెరాత్, రాథోడ్‌లు జట్టుకు కొత్త సమాచారాన్ని అందించడమే కాకుండా దేశీయ పరిస్థితులపై కూడా అవగాహన కల్పిస్తారని బ్లాక్‌క్యాప్స్ కోచ్ గ్యారీ స్టెడ్ అన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. హెరాత్, రాథోడ్‌లు మా టెస్ట్ గ్రూప్‌లో చేరినందుకు చాలా సంతోషిస్తున్నాం. ఇద్దరు ఆటగాళ్లు క్రికెట్ ప్రపంచంలో ఎంతో గౌరవం ఉంది. మా ఆటగాళ్లు వారి నుంచి నేర్చుకునే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని నాకు తెలుసు. ఉపఖండంలో మూడు టెస్టు మ్యాచ్‌ల్లో రంగనాతో కలిసి పనిచేసే అవకాశం రావడం మా ముగ్గురు ఎడమచేతి ఆర్థోడాక్స్ స్పిన్నర్లకు, ముఖ్యంగా ఇజాజ్, మిచ్, రాచిన్‌లకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గాలెలో టెస్టు ఫార్మాట్‌లో రంగనా 100కు పైగా వికెట్లు పడగొట్టాడు. మా జట్టు ఈ మైదానంలో రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడుతుంది. అందువల్ల ఆ పిచ్‌పై అతని పరిజ్ఞానం అమూల్యమైనది' అంటూ చెప్పుకొచ్చాడు.

## పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో మరో పతకం



పారిస్ పారాలింపిక్స్ 2024 క్రీడల్లో భారత పారా జూడో ఆటగాడు కపిల్ పర్మార్ అద్భుత ప్రదర్శన చేసి కాంస్య పతకాన్ని గెల్చుకున్నాడు. పురుషుల 60 కేజీల జీ1 ఈవెంట్‌లో కాంస్య పతక పోరులో కపిల్ 10-0తో బ్రెజిల్‌కు చెందిన ఎలిటన్ డి ఒలివెరాపై విజయం సాధించి కాంస్యం సాధించాడు. దీంతో పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య 25కి చేరుకుంది. ఈ గేమ్స్‌లో భారత్ ఇప్పటి వరకు ఐదు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, 11 కాంస్య పతకాలు సాధించింది. అంతేకాదు పారిస్ పారాలింపిక్స్ 2024లో తొలిసారిగా జూడోలో భారత్‌కు పతకం లభించడం విశేషం. ఈ చారిత్రాత్మక పనిని కపిల్ పర్మార్ పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. పర్మార్ 2022 ఆసియా గేమ్స్‌లో ఇదే విభాగంలో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. అప్పుడు క్వార్టర్ ఫైనల్స్‌లో వెనిజులాకు చెందిన మార్కో డెనిస్ బ్లాంకోను 10-0తో ఓడించాడు. కానీ సెమీ ఫైనల్స్‌లో ఇరాన్‌కు చెందిన వా బనితాబా ఖోరమ్ అబాడి చేతిలో ఓడిపోయాడు. రెండు మ్యాచ్‌ల్లోనూ పర్మార్‌కు ఒక్కో పసుపు కార్డు లభించింది. కానీ కపిల్ అప్పుడు స్వర్ణం తీసుకురాలేకపోయినా.. ఇప్పుడు మాత్రం కాంస్య పతకాన్ని సాధించడంలో సఫలమయ్యాడు. అదే సమయంలో మహిళల 48 కిలోల జీ2 విభాగంలో క్వార్టర్ ఫైనల్లో భారతదేశానికి చెందిన కోకిల కజకిస్థాన్‌కు చెందిన అక్మరల్ నౌట్‌బెక్‌పై 0-10 తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. కపిల్ పర్మార్ మధ్యప్రదేశ్‌లోని సిహోర్ నివాసి. కపిల్ 9 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, బాధాకరమైన ప్రమాదం జరిగింది. కపిల్ తన ఇంటి వద్ద ఉన్న మోటారు నుంచి నీటిని తీయడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆ క్రమంలో అతను విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో కపిల్ కంటి చూపు బలహీనపడింది. ఆ క్రమంలో అతను అత్యంత శక్తివంతమైన అద్దాలతో కూడా చూడలేకపోయాడు. అతనికి చాలా బలహీనమైన దృష్టి ఉందని వైద్యులు స్పష్టం చేశారు.

# బంగ్లా ఆల్ రౌండర్‌పై ట్రోల్స్




ఇటీవలే పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ జట్టు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. టెస్టు సిరీస్‌లో తొలిసారి పాకిస్థాన్‌ను ఓడించింది. బంగ్లాదేశ్ ఈ చారిత్రాత్మక ఫీట్‌లో షకీబ్ అల్ హసన్ కీలక సహకారం అందించాడు. అయితే రెండో టెస్టుకు ముందు అతడు జట్టు నుంచి తప్పుకునే ప్రమాదం ఏర్పడింది. బంగ్లాదేశ్‌లో అతనిపై హత్య కేసు నమోదు కావడమే దీనికి కారణం. అయితే, అతని ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సిరీస్ తర్వాత చర్యలు తీసుకోవాలని చెప్పుకొచ్చింది. ఇప్పుడు సిరీస్ ముగియడంతో షకీబ్ తిరిగి తన దేశానికి వెళ్లకుండా ఇంగ్లండ్ వెళ్లాడు. హత్యకేసులో జైలుకు వెళ్తానన్న భయంతోనే ఇంగ్లండ్‌కు పారిపోయారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాకిస్థాన్‌ను ఓడించిన బంగ్లాదేశ్ జట్టు సంబరాల్లో బిజీగా ఉంది. అయితే, షకీబ్ అల్ హసన్ ఇంగ్లాండ్‌కు బయలుదేరాడు. అక్కడ ఇంగ్లాండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటాడు. ఆ తర్వాత టెస్టు సిరీస్‌కు ముందు నేరుగా భారత్‌లో బంగ్లాదేశ్ జట్టుతో చేరనున్నాడు. షకీబ్‌పై బంగ్లాదేశ్‌లో పెండింగ్‌లో ఉన్న హత్య కేసులో జైలుకు వెళతాడనే భయంతో ఇంగ్లాండ్‌కు వెళ్లడంలో ఎలాంటి అర్థం లేదని తెలుస్తోంది. భారత్‌తో జరిగే కీలక సిరీస్‌కు ముందు అతను తీవ్రంగా ప్రాక్టీస్ చేయాలనుకుంటున్నాడు. టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత బంగ్లాదేశ్ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం తారాస్థాయికి చేరుకుంది. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హసన్ శాంటో కూడా ఏ జట్టునైనా ఓడించగల సత్తా ఉందని చెప్పుకొచ్చాడు. సెప్టెంబరు 19 నుంచి భారత్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ లాగానే ఈ సిరీస్‌లో షకీబ్‌కు కూడా అనుభవం అవసరమని, అది అతనికి కూడా తెలుసు. బహుశా అందుకే అతను విశ్రాంతి తీసుకోకుండా ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించుకున్నాడు అని తెలిపాడు.

# దిగ్విజయంగా 15 వసంతాల ప్రయాణం



అక్కినేని కుటుంబ వారసుడిగా నాగ చైతన్య 2009లో 'జోష్'తో సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యారు. అక్కడ్నుంచి నటనలో తనకంటూ ఓ ప్రత్యేకతను చూపిస్తూ అందర్నీ అలరిస్తున్నారు. 100% లవ్, ఏ మాయ చేశావే, వెంకీ మామ, మజిలి, లవ్‌స్టోరీ వంటి తదితర చిత్రాలతో అటు ప్రేక్షకులను, ఇటు ఆయన అభిమానులను మెస్మరైజ్ చేశారు. అంతేకాదు అక్కినేని నట వారసత్వాన్ని నిలబెట్టారు. 'ధూత' వంటి వెబ్ సిరీస్‌తో ఓటీటీ రంగంలోకి కూడా అడుగుపెట్టారు. సినిమాలతో పాటు బ్లాక్ బర్డ్స్ రేసింగ్ ఫ్రాంచైస్ తీసుకుని తన క్రీడాభిమానాన్ని చాటుకుంటున్నారు. విలక్షణమైన పాత్రలలో అనేక సూపర్ హిట్‌లను అందించిన నాగ చైతన్య తెలుగు ఫిల్మ్ ఇండిస్ట్రీలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తండేల్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు ఈ సినిమాని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాస్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డీవోపీ: షామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల



# ఓటీటీలోకి డబుల్ ఇస్మార్ట్!

రామ్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్ లో భారీ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమా డబుల్ ఇస్మార్ట్. 2019 లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ వచ్చింది. ఈ సినిమాలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించగా మణిశర్మ మ్యూజిక్ అందించారు. ఆగష్టు 15న రిలీజైన ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంలో విఫలమైంది. పూరీ మార్క్ మ్యాజిక్ కనిపించని ఈ సినిమా మాస్ ఆడియన్స్ ని కూడా మెప్పించలేకపోయింది. ఫలితంగా సినిమా పూరీ ఖాతాలో మరో ఫెయిల్యూర్ గా నిలిచింది. ఐతే సూపర్ హిట్ అయిన సినిమాలే నెల లోపు ఓటీటీలో వస్తుండగా ఫ్లాపైన సినిమాలను 20 రోజుల్లోనే తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగా డబుల్ ఇస్మార్ట్ సినిమాను ఓటీటీ రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు అన్ని సౌత్ లాంగ్వేజెస్ లో అమెజాన్ ప్రైం వీడియో లో డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ చేశారు. ఐతే థియేటర్ లో రిజెక్ట్ చేసిన ఈ సినిమాను ఓటీటీ ఆడియన్స్ అయినా ఓటు వేస్తారా లేదా అన్నది చూడాలి. రామ్ ఇప్పటికే ది వారియర్, స్కంద సినిమాలతో ఫ్లాప్ అందుకున్నాడు. డబుల్ ఇస్మార్ట్ తో హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఫేస్ చేశాడు. లైగర్ తర్వాత పూరీ జగన్నాథ్ తిరిగి కంబ్యాక్ ఇస్తాడేమో అనుకోగా డబుల్ ఇస్మార్ట్ లైగర్ కి తోడుగా డిజాస్టర్ ఖాతాలో పెట్టాడు పూరీ. డబుల్ ఇస్మార్ట్ సినిమా డిజిటల్ రిలీజ్ లో అయినా ప్రేక్షకుల మెప్పు పొందుతుందేమో చూడాలి. ఒకప్పటిలా ఎలా తీసినా సినిమాను చూసే ఆడియన్స్ తగ్గిపోయారు. కంటెంట్ బాగున్న సినిమాలు వాటికి తగినట్టుగానే కమర్షియల్ హంగులతో ఉన్న సినిమాలు ఆదరిస్తున్నారు. క్రేజీ కాంబో మాత్రమే కాదు మంచి కథతో సినిమా చేస్తేనే ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తారన్న విషయాన్ని గుర్తించాలి.

# అంతకుమించి నవ్వుకుంటారు



బ్లాక్ బస్టర్ 'మత్తు వదలరా'కు సీక్వెల్‌గా 'మత్తువదలారా2' ప్రేక్షకులని అలరించడానికి రెడీ అయ్యింది. శ్రీ సింహా కోడూరి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 13న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మీడియతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'ఇదొక మంచి థ్రిల్లర్. యాక్టర్స్ ట్రాజెడీ నుంచి కామెడీ జనరేట్ అవుతుంది. 'మత్తువదలారా' పార్ట్ 1 బిగ్ హిట్. సెకండ్ పార్ట్, ఫస్ట్ పార్ట్‌కి డిఫరెంట్‌గా ఉంటుంది. శ్రీసింహ, సత్య క్యారెక్టర్స్ డెలివరీ బార్సు నుంచి స్పెషల్ ఏజెంట్స్‌గా కనిపిస్తారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సన్నిధి. తను కూడా ఒక స్పెషల్ ఏజెంట్. యాక్షన్ కూడా చేశా. మాచో రోల్. అది నాకు చాలా బాగా నచ్చింది. గన్స్‌తో యాక్షన్ ప్లే చేయడాన్ని చాలా ఎంజాయ్ చేశా. ఈ సినిమాలో లిరిక్స్ రాయడంతో పాటు సాంగ్ పాడాను. అలాగే నా టీంతో సాంగ్ కొరియోగ్రఫీ కూడా చేశాను. డైరెక్టర్ రితేష్ రానా చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. ఇందులో కాలభైరవ మ్యూజిక్ సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. నా సాంగ్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళారు. తిరువీర్‌తో ఓ లవ్ స్టోరీ, అలాగే ఓ తమిళ మూవీ స్టార్ట్ కాబోతోంది'.

# అలాంటి ప్రవర్తన కనిపెట్టాలి

ప్రస్తుతం ఇండస్ట్రీలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా హీరోయిన్ ఆదా శర్మ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అలాగే తన జీవితంలో ఎదురైన పరిస్థితులను బయటపెట్టింది. మనం ల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. అలాగే మనతో ఎవరైనా తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి. ప్రస్తుతం ఇండస్ట్రీలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా హీరోయిన్ ఆదా శర్మ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అలాగే తన జీవితంలో ఎదురైన పరిస్థితులను బయటపెట్టింది. మనం ల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. అలాగే మనతో ఎవరైనా తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి.. ఆ సమయంలో మనం ఏం చేయాలనేదానిపై మాత్రమే దృష్టి పెట్టాలి. కానీ పక్కవారి అభిప్రాయాలను మాత్రం తీసుకోవద్దు. ఏ రంగంలోనైనా సపోర్ట్ చేసే నెట్ వర్క్ కలిగి ఉండడం ముఖ్యం. నాకు మద్దతు ఇచ్చేవారు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నందుకు సంతోషిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చింది. 2008 నుంచి ప్రారంభమైన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది ఆదా శర్మ. ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు సాగినట్లు చెప్పారు.





# సినిమాల్లో సైలెంట్ అయిన చిన్నది

తెలుగు సినీ పరిశ్రమలో ఆమె మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. కానీ ఇప్పుడు సీన్ మారింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించిన ఈ బ్యూటీ ఇప్పుడు సైలెంట్ అయ్యింది. కేవలం చేతిలో ఒక్క మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. తనే హీరోయిన్ శ్రీలీల. పెళ్లి సందడి తో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల.. తెలుగు సినీ పరిశ్రమలో ఆమె మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. కానీ ఇప్పుడు సీన్ మారింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించిన ఈ బ్యూటీ ఇప్పుడు సైలెంట్ అయ్యింది. కేవలం చేతిలో ఒక్క మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. తనే హీరోయిన్ శ్రీలీల. పెళ్లి సందడి తో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల.. ఆ తర్వాత రవితేజ సరసన ధమకా తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ ఒక్క మూవీతో రాత్రికి రాత్రే ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో ఒక్క ఏడాదిలోనే అరడజను చిత్రాలను ప్రకటించి ఇండస్ట్రీలో సెన్సెషన్ అయ్యింది. కానీ అందులో కొన్ని లు డిజాస్టర్స్ కావడంతో.. ప్రాజెక్ట్స్ ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇన్నాళ్లు చదువుల కోసం లకు దూరంగా ఉన్న శ్రీలీలీ.. మరోసారి తన కెరీర్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటిస్తుంది. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది. ఇదిలా ఉంటే.. ఈ తర్వాత శ్రీలీల నెక్ట్స్ ప్రాజెక్ట్ కోసం కాస్త టైమ్ తీసుకునేలా కనిపిస్తుంది. అలాగే తన తదుపరి ప్రాజెక్ట్స్ విషయంలో అచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918